

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 10, జూన్ 2026 16 పేజీలు

ఒక్కో గదికి ఇద్దరు కార్యకర్తలుండాలి..

పార్టీ కార్యకర్తలు గ్రామాలలో

ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలి..

బిజెపి జిల్లా, మండలాధ్యక్షులతో బండి భేటీ

మోదీ 12 ఏళ్ల పాలన కార్యక్రమాలపై చర్చ



2లో

ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం..





2లో

అనుమతులు లేకుండా

పాఠశాలల నిర్వహణ

అనుమతులు ఒకచోట

నిర్వాహణ మరోచోట

ప్రమాదాలు జరిగితే ఫైర్

ఇంజన్ వెళ్ళని వైనం

ఫీజుల నియంత్రణ

కమిటీల పర్యవేక్షణ

శూన్యం

ప్రభుత్వ నిబంధనలు

బేఖాతారు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అనేక ప్రైవేటు పాఠశాలలు ఇష్ట రాజ్యాంగ నిర్వహించడం తో ఏమైనా ప్రమాదాలు జరిగితే తీరని నష్టం జరిగే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. అంతేకాకుండా పలు ప్రైవేటు పాఠశాలలు అనుమతులు ఒక కాడ నిర్వహణ మరో కాడ, మరికొన్ని పాఠశాలలు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్వహించడం ,కొన్ని పాఠశాలలు చిన్నచిన్న గల్లీలలో నిర్వహిస్తుండగా ప్రమాదవశత్తు ఏమైనా ప్రమాదాలు జరిగితే ఫైర్ ఇంజన్ వెళ్లి ఆ ప్రమాదాలు నివారణ చర్యలు తీసుకోవడానికి వీలు లేకుండా అనేక పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తుండడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో విద్యా వ్యాపారంగా మరి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు దోచుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.









ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం

కొన్ని పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహణ
కొన్ని పాఠశాలలో అనుమతులు ఒకచోట నిర్వాహణ మరోచోట
చిన్నచిన్న గల్లీలలో పాఠశాల నిర్వహణ
ప్రమాదాలు జరిగితే ఫైర్ ఇంజన్ వెళ్ళని వైనం
ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అనేక ప్రైవేటు పాఠశాలలు ఇష్ట రాజ్యాంగ నిర్వహించడం తో ఏమైనా ప్రమాదాలు జరిగితే తీరని నష్టం జరిగే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. అంతేకాకుండా పలు ప్రైవేటు పాఠశాలలు అనుమతులు ఒక కాడ నిర్వహణ మరో కాడ, మరికొన్ని పాఠశాలలు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్వహించడం ,కొన్ని పాఠశాలలు చిన్నచిన్న గల్లీలలో నిర్వహిస్తుండగా ప్రమాదవశత్తు ఏమైనా ప్రమాదాలు జరిగితే ఫైర్ ఇంజన్ వెళ్లి ఆ ప్రమాదాలు నివారణ చర్యలు తీసుకోవడానికి వీలు లేకుండా అనేక పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తుండడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో విద్యా వ్యాపారంగా మరి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు దోచుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులను చేర్చుకునే సమయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు చేస్తున్న ఫీజుల దోపిడీ ఇప్పుడు జిల్లాలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం విద్యా హక్కు చట్టం కింద అనేక నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రం మొదలుకొని కోరుట్ల మెట్పల్లి ధర్మపురి రాయికల్ తోపాటు 20 మండలాలలో అనేక ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు తమదైన శైలిలో ఖివైట్ కలర్ఖి దోపిడీని కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్న ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు కనీసం నోరు మెదపకపోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల జూన్ 15వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల వసూళ్ల పర్వానికి తెరలేపాయి. జగిత్యాల జిల్లా లో ఉన్న కొన్ని ప్రముఖ పాఠశాలలైతే అడ్మిషన్ల పేరుతో లక్షల రూపాయలను వసూలు చేస్తున్నాయి.కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా,పుస్తకాలు, నోటు పుస్తకాలు,యూనిఫాంలు,బ్యాగులు, బూట్లు,ఇతర విద్యా సామగ్రిని కూడా పాఠశాలల ప్రాంగణంలోనే అధిక ధరలకు విక్రయించడం ఒక ఆనవాయితీగా మారింది.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల పట్టికను ఎక్కడా ప్రదర్శించకపోవడం, పారదర్శకత లేకపోవడం ఈ దోపిడీకి ఆజ్యం వస్తున్నట్లు ఉన్నదని పలువురు ఆరోపిస్తున్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నప్పటికీ,సామాన్యులే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు కూడా తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల వైపు పంపిస్తున్నారు."ఇంగ్లీష్ మీడియం చదువులంటే ప్రైవేటు పాఠశాలలే శరణ్యం"అనే భ్రమను తల్లిదండ్రుల్లో కల్పించి,భారీగా ఫీజులను దండుకుంటున్నాయి.ప్రతి ఏటా ఫీజులను ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోతున్నా, సంబంధిత అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా శాఖ మండల విద్యాశాఖ అధికారులు క్షేతస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను గాలికి



వదిలేశారని తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. జిల్లాలో ఎందరో నిరుద్యోగ ఉపాధ్యాయులు ఉన్నా,ప్రైవేట్ యాజమాన్యాలు మాత్రం తక్కువ వేతనాలతో వారిని నియమించుకుంటూ, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మాత్రం వేలల్లో వసూలు చేయడం టీచర్లకు తక్కువ వేతనాలు ఇవ్వడం ఫీజుల నియంత్రణ కమిటీల పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో శూన్యం కావడంతో యాజమాన్యాలు ఇష్టానుసారంగా వివరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అనేక పాఠశాలలు రిజిస్ట్రేషన్ ఒకరి పేరు మీద నిర్వహణ మరొకరు చేపట్టడంతో పాటు అనుమతులు ఒక పాఠశాలపై పేర్లు మార్చి నిర్వహించడం తోపాటు కొన్ని పాఠశాలలు రెన్యువల్ చేసుకోకపోవడం అలాగే పాఠశాల ఒక ప్రాంతంలో అనుమతి ఉంటే మరో ప్రాంతంలో నిర్వహించడం తోపాటు చిన్నచిన్న గల్లీలలో పాఠశాలను ఏర్పాటు చేయడం తో పాటు, అర్హత లేని ఉపాధ్యాయులచే బోధించడం అర్హత ఉన్న వారికి తక్కువ వేతనాలు అందజేయడం ఇలా అనేక సమస్యలతో పాఠశాలలను నిర్వహిస్తూ పాఠశాల యజమాన్యాలు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ధనార్జన యద్వేయంగా విద్యా వ్యాపారం చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .ప్రైవేట్ పాఠశాలల్లో విద్య ఒక సేవా దృక్పథంతో కాకుండా కేవలం కార్పొరేట్ స్థాయిలో చదువు లేకున్నా ఫీజులు వసూలు చేస్తూ ఇష్టం వచ్చినట్లు దండుకుంటున్నారు. కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా, ముందస్తుగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఫీజుల నియంత్రణపై కఠిన హెచ్చరికలు జారీ చేయాలి. ప్రతి పాఠశాల తమ ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి. నిబంధనలను అతిక్రమించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయడం లేదా భారీ జరిమానాలు విధించడం వంటి చర్యలకు ఉపక్రమించాలి. అప్పుడే పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులపై పడుతున్న భారం తగ్గుతుంది.ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా చైతన్యవంతులు కావాలి. పాఠశాలల యాజమాన్యాలు అడిగినంత ఫీజు కట్టకుండా, నిలదీయడం మొదలుపెట్టాలి.ఎక్కడైనా అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే, వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి.తల్లిదండ్రుల సంఘాలు బలంగా ఏర్పడి,పాఠశాలల దోపిడీని అడ్డుకునేందుకు సిద్ధపడాలి.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి,ఫీజుల నియంత్రణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి. జగిత్యాల జిల్లాలో విద్యా వ్యాపారాన్ని అడ్డుకుని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉంది.ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనైనా జిల్లా అధికారులు, విద్యాశాఖ అధికారులు కొరడా జులిపిస్తారా? లేక గతంలో మాదిరిగానే చూసీచూడనట్లు వ్యవహరిస్తారా? అనేది వేచి చూడాలి.విద్యను కేవలం వ్యాపార కోణంలోనే కాకుండా,సామాజిక బాధ్యతతో చూడాలని, జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఒక్కో గదికి ఇద్దరు కార్యకర్తలుండాలి..

పార్టీ కార్యకర్తలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలి..
బిజెపి జిల్లా, మండలాధ్యక్షులతో బండి సంజయ్ భేటీ
మోదీ 12 ఏళ్ల పాలన కార్యక్రమాలపై చర్చ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "స్వచ్ఛ పాఠశాల్ల పేరుతో తన పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజవర్గాల్లోని అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ పరిశుభ్రం చేయాలని నిర్ణయించారు. "స్వచ్ఛ పాఠశాల్ల పేరుతో ఈనెల 13న ఆయా పాఠశాలలన్నింటినీ పరిశుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ చైతన్యపురిలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాల అధ్యక్షులు, మండలాధ్యక్షులతో బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. మోదీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 15నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలన్నింటినీ పరిశుభ్రం చేసి సుందరంగా ముస్తాబు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గంలో 10న మండలాల వారీగా పార్టీ కార్యకర్తలంతా సమావేశమై ఒక్కో పాఠశాల వారీగా ఇంచార్జీలను నియమించాలని సూచించారు. ఈనెల 11, 12 తేదీల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో "టిఫిన్ బైరక్ట్ పేరుతో సమావేశం నిర్వహించాలని పిలుపునిచ్చారు. "ప్రతి స్కూల్ లోని ఎన్ని తరగతి గదులుంటాయో, ఒక్కో గదికి ఇద్దరు చొప్పున కార్యకర్తలను కేటాయించాలన్నారు. ఈనెల 13న అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతి గదులను శుభ్రం చేయించాలి. అవసరమైతే చీపురు, క్లాత్ వంటి వస్తువులను తీసుకెళ్లాలనీ తెలిపారు. క్లాస్ రూంలను శుభ్రం చేయడంతోపాటు ఆయా పాఠశాలలను సుందరంగా ముస్తాబు చేయాలన్నారు.స్కూల్ ను క్లీన్ చేయడం ద్వారా ఒక మంచి వాతావరణం కల్పించాలనీ తెలిపారు. ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్ట్రా గ్రాం వంటి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈనెల ప్రతి గ్రామంలో"మీ పిల్లలను పాఠశాల్లో చేర్పించండ్డి అనే నినాదంతో ఊరూవాడా ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.విస్తృత ప్రచారం నిర్వహించాలని బిజెపి శ్రేణులకు సూచించారు.





దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఉపాధి కోసం వెళ్ళిన తొమ్మిది నెలలకే కానరాని లోకాలకు
తక్కలపల్లిలో విషాదం

మల్యాల, ప్రభాత వార్త : దుబాయ్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్యాల మండలం లోని చెందిన తక్కలపల్లి గ్రామం కు చెందిన గొల్లపల్లితిరుపతి(23) దుర్మరణం చెందాడు, ఈ ప్రమాదంలో మొత్తం ఏడుగురు చనిపోగా అందులో తెలంగాణకు చెందిన జగిత్యాల జిల్లా లోనే ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, అందులో తిరుపతి కూడా ఉన్నారు, ఉపాధి కోసం 9 నెలల క్రితం దుబాయ్ వెళ్లిన తిరుపతి కి తల్లిదండ్రులు, సోదరుడు బతుకు తెరువు కొరకు బొంబాయి వెళ్లి స్థిరప డగా, రెండవ కుమారుడైన తిరుపతి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళాడు, అయితే దుబాయ్‌లో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొన్న వ్యాన్ ప్రమా దంలో తిరుపతి అక్కడికక్కడ చనిపోయినట్లు తెలిసింది, ఈ సంఘటన తో తక్కలపల్లిలోని తిరుపతి కుటుంబం కన్నీరు మున్నీరు అవుతుండగా గ్రామంలో విషాదం నెలకొంది, ఇదిలా ఉండగా, ప్రమాదంలో మృతి చెందిన తిరుపతి మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించడానికి మల్యాల మండలానికి చెందిన బిజెపి నాయకులు మల్లేశం, వేణు తోపాటు తక్కల పల్లి గ్రామ ఉపసర్పంచ్ కందుల వినోద్ స్థానికులు మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి పరిస్థితి వివరించగా, డెడ్ బాడీ రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర సహాయ మంత్రి సంజయ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు,

ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సర్దాపూర్
వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను సందర్శించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్యను మరింత పెంచి అన్ లోడింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ లోడ్ అయిన వాహనాలను ధాన్యం లోడింగ్ కోసం ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తున్న తీరు, గోదాముల సామర్థం వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వాహనాలను జాప్యం చేయకుండా లోడింగ్ చేసి తరలించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్శనలో పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహా, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్ తదితరులు ఉన్నారు.



పేరు మార్పు

నా పేరు జగడం హృతిక్ తండ్రి శంకరయ్య, ఇంటి నెం 2-49/1, గ్రా: తిర్మలాపూర్ , మం : గొల్లపల్లి, జిల్లా. జగిత్యాల అన్ని ప్రయోజనాల కోసం నా పేరును గురిజల హృతిక్ తండ్రి గురిజల జలపతి, ఇంటి నెం 2-80, గ్రామం వెంగలాయిపేట, మం: పెగడపల్లి, జిల్లా జగిత్యాల గా మార్చుకున్నాను..

మహిళా సంఘాల సభ్యులకు అండగా ప్రభుత్వం

సికింద్రాబాద్ సభకు భారీగా తరలివెళ్లిన మహిళలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న ప్రోత్సాహకాల్లో భాగంగా,సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగిన బస్సుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా తరలివెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలానికి ఒక ప్రత్యేక ఆర్టీసీ బస్సును అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంతో,ఒక్కో బస్సు కోసం 30 లక్షల ప్రభుత్వ నిధులు,6 లక్షల రూపాయల మండల సమాఖ్య వాటాతో కలిపి మొత్తం 36 లక్షల వ్యయంతో వీటిని కొనుగోలు చేశారు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 553 బస్సులను అందుబాటులోకి తేగా,అందులో భాగంగా జిల్లాలోని 18 మండలాలకు బస్సులను కేటాయించారు.ఆయా మండలాల సమాఖ్యలకు అప్పగించిన ఆ బస్సుల్లోనే మహిళలు సభకు బయలుదేరడం విశేషం.ఈ బస్సులకు సంబంధించి నెలవారీ అద్దెను ఆర్టీసీకి చెల్లించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరిగిన ఈ పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.రఘువరన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.సిద్దిపేట గౌరారం వద్ద



మహిళా సభ్యులకు మధ్యాహ్నం,రాత్రి భోజన వసతులను జిల్లా ఏపీడీ పి. సునీత పర్యవేక్షణలో పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ప్రయాణంలో మహిళల భద్రతను, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి బస్సులో ఒక మహిళా కానిస్టేబుల్‌తో పాటు ఆరోగ్యశాఖ తరపున ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్‌ను అందుబాటులో ఉంచామని డీఆర్డీఓ రఘువరన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఎంలు రమేష్, నారాయణ, నాగేశ్వర్ రావు, ఏపీఎంలు వి.గంగాధర్,కే. చక్రవర్తి,ఎండీ హుస్సేన్, ఫైనాన్స్ సీసీ కే.సత్యం తదితరులు పాల్గొన్నారు.పంపిణీ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పోలీసు, ఆరోగ్య,ఆర్టీసీ శాఖల అధికారులకు డీఆర్డీఓ కృతజ్ఞతలు తెలుపుతూ,సమన్వయంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు.

దుబాయ్‌లో రోడ్డు ప్రమాదం

-నమిలికొండ వాసి మృతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం (51) సోమవారం రోజున దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ పోషణ కోసం ఎన్నో సంవత్సరాలుగా కూలి పనులు చేస్తూ జీవనం సాగించిన సలీం, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలనే ఆశతో మూడు నెలల క్రితం దుబాయ్‌కు వెళ్లాడు. అయితే విధి వక్రించి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య గోరిభి, కుమార్తె కరియ (17), కుమారులు షాదుల్లా (14), చిన్న కరీం (9) ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న సలీం మరణంతో భార్యాభిడ్డల పరిస్థితి దయనీయంగా మారింది. తండ్రి విదేశాల నుంచి తిరిగి వస్తాడని ఎదురుచూస్తున్న చిన్నారులకు ఆయన ఇక లేరనే వార్త గ్రామస్తుల హృదయాలను కదిలిస్తోంది. సలీం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు సహకారం కోరుతూ, తండ్రిని కోల్పోయి అనాథలైన ముగ్గురు పిల్లలు, కన్నీరుమున్నీరవుతున్నారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్

గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త

ప్రయాణీకుల కోసం నిర్మించిన బస్‌షెల్టర్ నిరుపయోగంగా ఉంటున్న పరిస్థితి మండలంలోని తీగలవేణి గ్రామంలో నెలకొని ఉంది. గూడూరు-కేసముద్రం మార్గంలో ఉన్న తీగలవేణి గ్రామం వద్ద గతంలో బస్సులు నడిచిన రోజుల్లో గ్రామం నుండి బస్సు కోసం లేదా ఇతర ప్రయాణ సాధనాల కోసం వేచి ఉండే ప్రయాణీకుల సౌకర్యం కొరకు కొన్ని సంవత్సరాల క్రితం తీగలవేణి ప్రధాన రహదారిపై బస్‌షెల్టర్ నిర్మించారు. అదికూడా తీగలవేణి శివారులో గ్రానైట్ క్వారీ నిర్వహిస్తున్న మిడ్‌వెస్ట్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ఆ బస్‌షెల్టర్ నిర్మించారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాల పాటు ఈ మార్గంలో ఆర్టీసి బస్సులు నడవకపోవడంతో బస్‌షెల్టర్‌ను ఉపయోగించే వారు లేకుండా పోయారు. దీంతో మట్టుపక్కలవారికి అది స్టోర్‌రూంగా మారిపోయింది. ప్రస్తుతం కొన్ని రోజులుగా మళ్లీ ఆర్టీసి బస్సు సేవలను ఈ మార్గంలో పునరుద్ధరించిన క్రమంలో బస్‌షెల్టర్‌ను ఉపయోగించే అవసరం ఏర్పడింది. ప్రధానంగా వచ్చేది వర్షాకాలం కావడంతో బస్‌షెల్టర్ అవసరం తప్పనిసరి కానుంది. అయితే దానిని శుభ్రం చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా ఎవరు చర్యలు తీసకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయాన్ని 'ప్రభాతవార్త' స్థానిక సర్పంచ్ దారావత్ రాజు దృష్టికి తీసుకుపోగా బస్‌షెల్టర్ ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా తయారు చేస్తామని తెలిపారు.

నేడు వాహనాల బహిరంగ వేలం

గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త

ఈనెల 10న గూడూరు ఎక్సైజ్ స్టేషన్ వద్ద గతంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. నల్లబెల్లం, నాటుసారా రవాణా కేసులలో పట్టుబడి సీజ్ చేసి ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఉంచిన 2 ఆటోలు, 40 ద్విచక్రవాహనాల విక్రయం కొరకు ఈ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

కౌలు రైతు ఆత్మహత్య

కౌలు చేసిన పొలం దగ్గరనే ఆత్మహత్య



బుగ్గారం ప్రభాతవార్త:జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని మానాల పెద్ద దుబ్బయ్య (60) అనే కౌలు రైతు (దళిత రైతు) ఆత్మ హత్య చేసుకొని బలవన్మరణం చెందారు. కుటుంబీకులు, బుగ్గారం ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మానాల పెద్ద దుబ్బయ్య (60) అనే దళిత రైతు వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తుంటారు. బుగ్గారం గ్రామానికి చెందిన పలువురు రైతుల భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక, పంట దిగుబడి కూడా తగ్గి పోయి అప్పుల పాలయ్యాడు.అప్పటికే అప్పుల బాధలతో సతమతం అవుతున్న ఆయన ఈ ఏడాది వరి పంట దిగుబడి చాలా తక్కువగా వచ్చిందని, పంట పెట్టుబడి బాకీలు, భూ యజమానులకు కౌలు డబ్బులు కూడా ముట్టే పరిస్థితి లేదని బెంగ పెట్టుకున్నారు. గత నాలుగైదు రోజులుగా తీవ్ర మనస్థాపం చెంది, నీరసంగా ఉంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జగిత్యాలకు పోయి వస్తానని ఇంట్లో వాళ్లకు చెప్పి ఇంటి నుండి బయలు దేరాడు. రాత్రి వరకు కూడా ఆయన ఇంటికి తిరిగి రాలేదు. సోమవారం రాత్రి అతని ఆచూకీ కోసం కుటుంబీకులు ఎంత వెతికినా ఫలితం లభించలేదు. మంగళ వారం ఉదయం బుగ్గారం శివారు, చందయ్యపల్లి రోడ్డులో అతను కౌలుకు చేసిన పంట పొలాల సమీపంలోనే విగత జీవిగా శవమై కనిపించాడు. వెంటనే బుగ్గారం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జి.సతీష్ ఆ స్థలానికి చేరుకొని శవాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ సభ్యులను, బంధువులను, గ్రామస్తులను విచారించారు. మృతుడి కుమారుడుమానాల లక్ష్మి నారాయణ పిర్యాదు మేరకు వ్యవసాయం ద్వారా వచ్చిన నష్టాలతో అప్పులు పేరుకుపోయాయని, మనస్థాపం చెంది మాకు ఎవరికీ చెప్పకుండా మా నాన్న (మానాల పెద్ద దుబ్బయ్య) కౌలు చేసిన పొలాల వద్దకు వచ్చి గుర్తు తెలియని విష పదార్థాలను సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు. వెంటనే పోలీసులుశవ పంచనామ నిర్వహించారు. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని తరలించారు. పోస్టు మార్టం అనంతరం లాంఛనాల ప్రకారం బుగ్గారంలో మానాల పెద్ద దుబ్బయ్య కు "అంతిమ యాత్ర" నిర్వహించి అంత్యక్రియలు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన రైతు మానాల పెద్ద దుబ్బయ్య కు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్ళు, మనుమలు, మనుమరాండ్లు ఉన్నారు.

బోధకుల భర్తీ కోసం 152 దరఖాస్తులు

చందుర్తి/ ప్రభాతవార్త ప్రాథమిక పాఠశాలలో పూర్వ బోధకుల భర్తీ కోసం 152 దరఖాస్తులు వచ్చినట్లు మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ మంగళవారం తెలిపారు. మండల పరిధిలో నూతనంగా మంజూరైన నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్గల్, నర్సింగాపూర్,జోగాపూర్, సనుగుల పాఠశాలలో బోధించడానికి మహిళా బోధకులు,ఆయాల నియామకానికి దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక బోధకులకు ఇంటర్మీడియట్, లేదా దానికి సమానమైన ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్, ప్రైమరీ టీచింగ్ అర్హత, ఆయా పోస్టుల నియామకానికి ఏడవ తరగతి అర్హత పోస్టుల నియామకానికి గరిష్ట వయస్సు 44 సంవత్సరాలు కాగా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారికి నిబంధనల మేరకు సడలింపు ఇచ్చినట్లు తెలిపారు.

నేరాలు-దారుణాలు



పిడుగుపాటుతో భారీ నష్టం. తప్పిన ప్రాణాపాయం

రామగిరి ప్రభాతవార్త

కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ లో సోమవారం రాత్రి పిడుగుపాటుతో ఇల్లు ముందటి వేసిన రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఎటువంటి గాయాలు కానీ ప్రాణనష్టం కానీ జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. మెరుపులతో పాటు ఉరుముల తో వర్షం రావడం తో అదే సమయంలో బాపూజీ నగర్ లోని సాయిబాబా మందిరం పక్కన గల ఆర్.ఎం.పి డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ ఇంటి ముందరగల రేకుల షెడ్డు పై ఒకేసారి పిడుగు పడటంతో రేకుల పూర్తిగా ధ్వంసం అయ్యి కింద పడిపోయాయి. రేకుల షెడ్డు కింద ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి అలాగే రెండు కూలర్లు పూర్తిగా పగిలిపోయాయి. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. సంఘటన స్థలానికి తహసిల్దార్ ముస్కూల వాసంతి, ఎంపీడీవో సాదినేని ప్రియాంక ఆర్ ఐ స్రవంతిలు వెళ్లి పరిశీలించారు.తనకు నష్టపరిహారం ప్రభుత్వరంగా ఇప్పించాలని బాధితుడు శ్రీనివాస్ అధికారులను కోరారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండలకేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన ఎల్లా శ్రీనివాస్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై రుద్రంగి వైపు నుండి కట్ట లింగంపేటకు వెళుతున్న సమయంలో డివైడర్ ను ఢీ కొని కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై మోతీరాం తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అంతర్జాతీయ సదస్సులో ప్రా.బి.వెంకట్రామరెడ్డి విశిష్ట ప్రతిభ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 9 ప్రభాతవార్త :

గోవాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) గోవాలో ఈనెల 8,9తేదీలలో నిర్వహించిన"ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ మల్టీఫంక్షనల్ మెటీరియల్స్ అండ్ డివైసెస్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ (ఐఇఎండీఎస్‌టి-2026)" అంతర్జాతీయ సదస్సులో కేయూ భౌతికశాస్త్ర విభాగం ఆచార్యులు ఆచార్య బి.వెంకట్రామరెడ్డి విశిష్ట ప్రతిభ కనబరిచారు. సుస్థిర సాంకేతికతలకు అవసరమైన బహుళవిధుల పదార్థాలు, పరికరాలపై ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలను ఒకేవేదికపై చర్చించేందుకు నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో ఆయన అనే అంశంపై ఆహ్వానిత ఉపన్యాసం అందించారు. ఆయన ప్రసంగం దేశవిదేశాల నుంచి హాజరైన శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకుల ప్రశంసలను అందుకుంది. అంతేకాకుండా సదస్సులోని ఒక ప్లీనరీ సెషన్‌కు అధ్యక్షత వహించిన ఆయన, పోస్టర్ ప్రజెంటేషన్లను మూల్యాంకనంచేసి ఉత్తమ పోస్టర్ల ఎంపిక ప్రక్రియలో నిపుణుల కమిటీ సభ్యునిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఈసదస్సు నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించిన ఆచార్య సైదిరెడ్డి కేయు పూర్వవిద్యార్థి, ప్రస్తుతం ఎన్ఐటీ గోవాలో డీన్‌గా సేవలందిస్తున్నారు. ఆచార్య వెంకట్రామరెడ్డి తన పరిశోధనా బృందానికి చెందిన ముగ్గురు పరిశోధక విద్యార్థులతో కలిసి ఈ సదస్సులో పాల్గొని తమ పరిశోధన ఫలితాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వివిధ దేశాలనుంచి హాజరైన శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులతో శాస్త్రీయ అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపి భవిష్యత్ పరిశోధనా సహకార అవకాశాలను అన్వేషించారు. అంతర్జాతీయ స్థాయిలో కేయు ఖ్యాతిని మరింత పెంపొందించిన ఆచార్య బి.వెంకట్రామరెడ్డిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు అభినందించారు.

కే.యూ అవెన్యూప్లాంటేషన్ ఇంచార్జి డైరెక్టర్‌గా డాక్టర్ బీ.వి.గోపీనాథ్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 9 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటగోపినాథ్ కే.యూ అవెన్యూ ప్లాంటేషన్ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా మంగళవారం ప్రస్తుత డైరెక్టర్ డా.వెంకటయ్య చేతులమీదుగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు.

గడి బురుజు స్థలాలలో ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు చేయవద్దని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని చారిత్రాత్మక గడి బురుజు ఆస్తి, స్థలాల విషయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని నకిలీ పత్రాల ద్వారా ప్రజా ఆస్తిని ప్రైవేటు వ్యక్తుల పేర్లపై నమోదు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అఖిలపక్ష ప్రజా సంఘాల ప్రతినిధులు డాక్టర్ పేట భాస్కర్, ఎం డి ముజాహిద్ లు సబ్‌రిజిస్ట్రార్ డి అశోక్ కు గడి స్థలాలలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లు చేయవద్దని వినతిపత్రంసమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడీ బురుజు ఆస్తి చాణక్యుల కాలం నాటి సంపద అని చారిత్రాత్మక ఖాళీ స్థలంగా గుర్తింపు పొందిందని, ఇది ప్రజల



ఆస్తిగా భావించబడుతోందని తెలిపారు. కొందరు వ్యక్తులు తప్పుడు వ్యాఖ్యలు, బేస్‌లెస్ క్లెయిమ్స్ సృష్టించి ఈ భూమిని అక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు.ఈ అంశంపై గతంలో అఖిలపక్ష ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు సుమారు 30 మంది కౌన్సిలర్లు సంతకాలతో కూడిన వినతిపత్రాలను అధికారులకు సమర్పించమని వారు గుర్తు చేశారు. ఈ ఈ నేపథ్యంలో ఆస్తికి సంబంధించిన అన్ని రిజిస్ట్రేషన్ వివరాలు, యాజమాన్య పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు, డాక్యుమెంట్ నెంబర్లు, సర్వే నంబర్లు, హద్దులు, ఎన్‌కంబ్రెన్స్ రికార్డులు, ఇండెక్స్ రికార్డులు, ఇతర ఆధారాలను పూర్తిగా బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చింత భూమేశ్వర్, శనిగారపు రాజేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా సురేష్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన కొత్త సురేష్ నియమితులయ్యారు. కాగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ నియామక పత్రం అందజేశారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చిన్న మెట్ పెల్లి గ్రామం లో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డప్పు సప్పులతోని సుమారు 100 మంది గౌడ సంఘం సభ్యులు గ్రామ వీధుల గుండా బోనాలను ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ వేడుకల్లో జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్, గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్, కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్ , మెట్ పెల్లి మాజీ సర్పంచ్ పుదారి నర్సాగౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తుపాకుల ప్రకాష్ గౌడ్, పాక్స్ చైర్మన్ బండి భూమయ్య గౌడ్, పడాల మారుతి గౌడ్, పడాల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్, ఆనంద్ గౌడ్ పడాల హనుమాన్ల గౌడ్, సురేష్ గౌడ్, శేఖర్ గౌడ్, మరి పెళ్లి ప్రతాప్, మరి పెళ్లి రాము, మరి పెళ్లి విజయ్, కుంట రాజా గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్పి క్యాంప్, గడి కల్లూరు రోడ్‌లో బడి బాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. బడి ఈడు వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ఈ విద్యా సంవత్సరంలో ప్రీప్రైమరీ తరగతులను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే విధంగా విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు గడి పాఠశాలలో 56 మంది నూతన విద్యార్థులు పాఠశాలలో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, యస్ పూర్ణచందర్, ధనలక్ష్మి, సుమలత, భవాని, అంగన్వాడీ టీచర్స్ హిమగిరి, ప్రసన్న లక్ష్మి,మాధవి,శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు గాను రైతులకు అందుబాటులో మేలైన విత్తనాలను అమ్మాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ అన్నారు, మంగళవారం మండలంలోని ఎరువులు, విత్తన, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు, నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే , ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు, నిషేధిత గ్లిఫోసిట్ ప్యారా క్విట్ వంటి గడ్డి మందులను అమరాలని, దుకాణంలో స్టాకు వివరాలను రిజిస్టర్లో ఎప్పటికప్పుడు నమోదు తో పాటు ఆన్లైన్ చేయాలన్నారు, అంతేకాకుండా వానాకాలంలో యూరియా పంపిణీ కోసం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా జరుగుతుంది కాబట్టి ప్రతి డీలర్ వాలెట్లైను నియమించుకుని రైతులకు సహకరించాలని కోరారు, ప్రస్తుతం వాన కాలంలో ప్రభుత్వం నిర్ణయించిన వరి సన్న రకాలైన బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కే ఎన్ ఎం 1638, బి జి ఎల్ 1798, శ్రైశ్రీరామ్, హెచ్ఎంటి సోనా వంటి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు,

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కు రోడ్డు సేఫ్టీ ఐ జి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 11, 14 వార్డులకు సంబంధించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పట్టణం లోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో జరిగే కార్యక్రమం కు ముఖ్య అతిథిగా రోడ్డు సేఫ్టీ ఐ జి రమేష్ నాయుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం లు హాజరవుతున్నందున మండల కాంగ్రెస్ నేత లు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు లు కోరారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి

రామడుగు, ప్రభాతవార్త :

మండలం లోని గుండి గ్రామపంచాయతీ పాలకవర్గం గుండి గ్రామంలోని ఊరి చివర పెద్ద మోరి, ఎల్లమ్మ టెంపుల్ నుండి సమ్మక్క దేవాలయం వరకు పైపులైను, మాల సంఘ భవనం , అతిపెద్ద సమస్య అయిన గుండి బ్రిడ్జి, తోపాటు వివిధ సమస్యలపై గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం ఉపసర్పంచ్ సయ్యద్ ఫిరోజ్ వివిధ సంఘాల నాయకులు కలిసి మంగళవారం నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసి వినతిపత్రం ఇచ్చారు.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం తో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వేగవంతంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్, చిత్ర మిశ్రా

చొప్పదండి,ప్రభాతవార్త:



సాదాబైనామా దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశించారు. ఈ మేరకుఅడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ చిత్ర మిశ్రా సమీక్ష చేశారు.పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాలను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై తహసీల్దార్లతో కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. సంబంధిత ఫైళ్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీఎల్ఏ మార్గదర్శకాల మేరకు సాదాబైనామా దరఖాస్తులు, రికార్డులు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలకు అనుకూలమైన, స్నేహపూర్వక వాతావరణంలో సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో కలెక్టరేట్ డీ సూపరిండెంట్ మోబిన్, చొప్పదండి, గంగాధర తహసీల్దార్లు నవీన్ కుమార్, రజితతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్ఓసి అందించిన సిరికొండ

చిట్యాల జూన్ 9 ప్రభాతవార్త:

మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన ముత్తినేని వీరయ్య అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి రూ 2 లక్షల ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు పువ్వాటి హరికృష్ణ మామ కావడంతో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి ప్రత్యేక చొరవతో ఎల్ఓసి చెక్కు మంజూరి చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ మధుసూదనాచారికి కృతజ్ఞతలు తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-కలెక్టర్ కె. హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త :



జిల్లాలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పారదర్శకంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ భవన సముదాయం నుండి అదనపు కలెక్టర్ యువరాజు మర్మాట్, జిల్లాలోని అన్ని పీహెచ్సి, సిహెచ్సి ల వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు అనుగుణంగా వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా సిబ్బంది హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారానే ప్రతి ఒక్కరూ విధిగా హాజరు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది యొక్క పనితీరును, యాప్ హాజరును ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పీహెచ్సిల పరిధిలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన మందులు, టీకాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, క్షేత్రస్థాయిలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, ఉప వైద్యాధికారి నాగేందర్, జిల్లా పరిధిలోని వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించాలి

-కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 09, ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్లో విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా బోధన సాగాలని సూచించారు. మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలు మరింత మెరుగుపరచడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.

పారిశుధ్యం,భోజనంపై కఠిన ఆదేశాలు

అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలల్లో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వేసవి సెలవుల తర్వాత వసతి గృహాల్లో నిల్వ ఉన్న సరుకుల గడువు తేదీలను తనిఖీ చేసి, నాసిరకం లేదా గడువు ముగిసిన వాటిని వినియోగించవద్దని స్పష్టం చేశారు.మెస్ కమిటీ ద్వారా భోజన నాణ్యతను నిరంతరం పర్యవేక్షి ంచాలని, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని చెప్పారు. స్టోర్ రూమ్లలో కూరగాయలు, ఇతర వస్తువులను సక్రమంగా భద్రపరచాలని సూచించారు.

వంట సిబ్బందికి నిబంధనలు

వంట సిబ్బంది తప్పనిసరిగా మాస్కులు, ఏప్రాన్లు, తల టోపీలు ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, మిగిలిన ఆహారం, చెత్తను వెంటనే తొలగించాలని తెలిపారు. వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ కోసం వసతి గృహాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఈఓ భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, ఎంఈఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల కల్పన దిశగా చర్యలు

-కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 9, ప్రభాతవార్త:



విద్యావ్యవస్థలో ప్రణాళికబద్ధమైన మార్పుల ద్వారా విద్యార్థులకు విద్యా బోధన, వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి అంజయ్య తో కలిసి జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ప్రిన్సిపల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. టి జి డబ్ల్యు ఐ డి సి ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాలలలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కళాశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా కృషి చేయాలని, నూతన అడ్మిషన్లు నమోదు చేయాలని తెలిపారు. కళాశాలలో అవసరమైన అధ్యాపకులు, సిబ్బంది నియామకం ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలని తెలిపారు. కళాశాలల నిర్వహణ తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని, నిర్ణీత గడువులోగా సిలబస్ పూర్తి చేయాలని, సరైన సమయానికి తరగతులు నిర్వహించాలని తెలిపారు. నూతన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, అడ్మిషన్లతో పాటు హాజరు శాతం పెంచే అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన సాంకేతిక కోర్సులలో వృత్తివిద్య శిక్షణ అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎ టి సి ల ద్వారా ఉద్యోగం సంపాదించిన వారి వివరాలను విరివిగా ప్రచారం చేయడం ద్వారా అడ్మిషన్ల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, 90 శాతం హాజరు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధ్యాపకులు నెలలో పూర్తి చేసిన సిలబస్ సంబంధిత రిజిస్టర్ నిర్వహణ, చాప్టర్ వారీగా స్లిప్ టెస్టుల నిర్వహణ,హాజరు శాతం సరిగా లేని విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బోనాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ విజయరమణ రావు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో శ్రీ. రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల కార్యక్రమంలో స్థానిక నాయకులతో మరియు భక్తులతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుముందుగా గ్రామస్తులు మరియు నాయకులు ప్రభుత్వ విప్ విజయరమణ రావుకు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మధ్యనవేన రవి గౌడ సంఘం అధ్యక్షులు నిర్వాహకులు అలాగే పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన తహసీల్దార్‌కు ఘన సన్మానం

అంతర్గాం, ప్రభాత వార్త :



అంతర్గాం మండల తహసీల్దార్ గా ఇటీవల వరకు పని చేసి పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారిగా బదిలీపై వెళ్లిన తూము రవీందర్ పటేల్ ను మంగళవారం అంత ర్గాం రెవెన్యూ కార్యాలయం లో స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది తో పాటు మండలంలోని పలువురు సర్పంచ్‌లు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ను పట్టు శాలవాలతో సత్కరించారు. అనంతరం తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణ లో బదిలీ అనేది తప్పనిసరి అని తాను పని చేసిన కాలం లో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో నాయబ్ తహసీల్దార్ తిరుపతి, గిర్దావర్లు రమేష్, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ లు అంగోత్ రవి కుమార్ నాయక్, గుంట బాపు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలలో 25కేజీల బియ్యం, పండ్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని సాగర్ రోడ్డుకు చెందిన గుడికందుల నరేష్ 11వ వర్ధంతి పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు గుడికందుల శ్రీనివాస్ గట్టమ్మ దంపతులు స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశా 25 కేజీ బియ్యం అందజేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మామిడి పండ్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గుడికందుల నరేష్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి తల్లిదండ్రులకు భగవంతుడు, మానసిక ధైర్యం, గుండె నిబ్బరం కలిగించాలన్నారు. గత 11 సంవత్సరాలుగా వారి కుమారుని జ్ఞాపకార్థం బియ్యం నిత్యవసర వస్తువులు, పండ్లు, కూరగాయలు లాంటివి అందజేయడం జరుగుతుందన్నారు. వారి తల్లిదండ్రులకు ధైర్యాన్ని కలిపిస్తూ, ఇలాంటి సామాజిక సేవలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి కందుల ఓదెమ్మ, గుడికందుల వెంకటేష్, సందీప్, సంతోష్, శ్రీవిజ్ఞ, అట్టే సమ్మయ్య తదితరులున్నారు.



ఎస్ఆర్ఎస్పీ భూమి రీసర్వే చేయాలని ఆర్డీవో కు వినతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి పట్టణంలోని ఎస్ఆర్ఎస్పి భూమి సర్వే నెం1338 లో అధికారులు ల్యాండ్ సర్వే చేయకుండా సర్వే చేసినట్టు స్కెచ్ వేసి కోర్టుకు సమర్పిస్తున్న దానిని ఆపి రీసర్వే చేయాలని పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం దీనదయాల్ కాలనీ వాసులో వినతిపత్రం అందచేశారు.డిడి నగర్, రబ్బానిపుర లకు చెందిన నిరుపేద కుటుంబాలు గత 40 సం.ల నుండి సర్వే నెం 1338, ఇతర సర్వేనెంబర్ లలోని పలు దిక్కులలో దాదాపు 800 వందల కుటుంబాలు ఉన్నాయని, మాకు కొన్ని సంవత్సరాల నుండి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు అన్నీ ఉండగా..మాకు మున్సిపల్ నుండి దాదాపు 2 కోట్లతో డ్రైనేజీలు కట్టించినారు, స్వచ్ఛ భారత్ లాట్రిన్ లు కట్టినారు,సిసి రోడ్లు పోయించినారు,కరెంటు స్థంబాలు వేసినారు అని వినతిపత్రం లో పేర్కొన్నారు.కాగా ఓ వ్యక్తి ఎస్ ఆర్ ఎస్పీ లో పోయిన ల్యాండ్ ల సంబందించి పాత పట్టా పేపర్లు తీసుకొని గతంలో మెటుపల్లి పెద్ద చెరువు యొక్క ఒరే భాగం మాదే అని చూపెడుతూ.. కోర్టు కి వెళ్ళి మా అందరినీ చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని,కానీ మాదగ్గర ఇట్టి భూముల యొక్క పాత నక్షలు, పహనీలు ఉన్నాయన్నారు.సదరు వ్యక్తి స్థానిక అధికారులతో కుమ్మక్కు అయి గత 40 స.ల నుండి ఎస్ ఆర్ ఎస్పీ ల్యాండ్ లో ఉంటున్న నిరుపేద కుటుంబాల వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని,గతంలో కూడా మున్సిపల్ వారు 1.60 (కోటి అరవై లక్షల రూపాయలు) తో డ్రైనేజీ కడితే వారిని కూడా డ్రైనేజీ కట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తే అప్పటి కలెక్టర్ అతడిని మందలించి డ్రైనేజీ కట్టించడం జరిగిందని, ఇట్టి భూమి విషయమై నిక్కచ్చిగా విచారణ చేయాలని కోరారు.

ఏ బి వి పి ఆధ్వర్యంలో ఎం ఈ ఓ కి వినతి పత్రం

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కరించాలని మరియు ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మెట్పల్లి శాఖ ఎంఈఓ(లీనివీ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళపల్లి మారుతి మాట్లాడుతూ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ రేట్లు కూడా క్రమంగా తగ్గుముఖం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచి, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. యూనిఫాంలో, పస్ ఫీజులు, స్పెషల్ ఫీజులు, పుస్తకాల ఫీజులు మరియు వివిధ బ్రాండ్ల పేరుతో వేల నుంచి లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎల్కేజీ నుంచి ఉన్నత తరగతుల వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పై ప్రభుత్వం కఠిన నియంత్రణ చర్యలు తీసుకొని, విద్యాశాఖ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగళపల్లి మారుతి. మెట్పల్లి నగర కార్యదర్శి కలికోట ప్రణీత్. కోయల్కార్ హరీష్, చరణ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు దృష్టి సారించాలి

మున్సిపల్ అధికారుల సమీక్షలో అదనపు కలెక్టర్ రాజగౌడ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ మున్సిపల్ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి మున్సిపాలిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల స్థితిగతులను పరిశీలించి పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు విడుదలైన నిధులను సకాలంలో వినియోగించుకొని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సానిటేషన్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణంలోని మురుగు కాలువలను పూర్తిగా శుభ్రపరచి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ప్రత్యేకంగా సేకరించి డంపింగ్ యార్డులో శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు భవన నిర్మాణ అనుమతులను నిర్దేశిత గడువులోపు జారీ చేయాలని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చేయూత పెన్షన్లకు సంబంధించి ఇంకా లైవ్ అథెంటికేషన్ పూర్తి చేయని లబ్ధిదారుల వివరాలను స్థానిక కౌన్సిలర్ల సహకారంతో గుర్తించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్లాక్ బెర్రీ ఐలాండ్‌లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత సహదేవరావు

పర్యాటక సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



జూన్09: తాడ్వాయి ఏటూరునాగారం జాతీయ రహదారి మార్గంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్‌ను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐలాండ్ పరిసర ప్రాంతాలు, వాచ్ టవర్‌తో పాటు పర్యా టకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా మరిన్ని సౌకర్యాల కల్పనపై అధికారులకు సూచనలు చేశారు. ప్రాంత అభివృద్ధి, పరిశుభ్రత, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.



మెట్‌పల్లి వార్త

కళాకారులను సన్మానించిన సామాజిక కార్యకర్త

అలరించిన ఎల్లమ్మ జానపద ఆట

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఖిచిందు యక్షగాన కళాబృందం ఖి మెట్ పల్లి వారు జానపద ఆట ఎల్లమ్మ ఆట అత్యంత కళాత్మకంగా నిర్వహించి నారు.ఈ కార్యక్రమం లో కళాకారులను మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అంతరించిపోతున్న కళలు ఈ ఆటతో ముందుకు వచ్చినవి.మళ్ళీ పాత రోజులు గుర్తుకు వచ్చినవి. తరతరాలుగా ఉర్రూతలూగించిన ఆటలు ప్రజాదరణ లేక శిథిలమై పోతున్నాయి. జీవితంలోని ప్రతి సందర్భాన్ని పాటలతో, సంగీతంతో దీప్తి మంతం చేయడం జన జీవన సంస్కృతిలో అంతర్భాగం. అందుకే అంటారు జీవితాన్ని కాసేపు మరిపింప చేయడానికి కళలు అని,ఇంతకు ముందు బుడ్డరఖాన్ పాత్ర పోషించిన శంఖర్ అనే వ్యక్తి మరణం తీరని లోటు అని అన్నారు.భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి మరియు ఈ ఎల్లమ్మ ఆటలో కళాకారులు గడ్డం మురళి,గడ్డం నల్ల కొండయ్య, గడ్డం గంగ నర్సయ్య , పున్నమయ్య,గట్టయ్య, ఉపేంద్ర,పిల్లిట్ల పరమేశ్,గజ్జెల శ్రీనివాస్ ,గడ్డం దుర్గయ్య, గడ్డం మస్కట్ శంకర్, మల్లాపూర్ గ్రామ ప్రజలు సుమారు వెయ్యి (1000)మంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగపడుతోందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ వ్యాధుల చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి ప్రభుత్వం సుమారు రూ.9.25 లక్షల విలువైన చెక్కులను మంజూరు చేయగా, వాటిని సుజిత్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఎండి జాఫర్, బైండ్ల శ్రీకాంత్, పొన్నం భూమానందం గౌడ్, రెబ్బస్ మల్లేష్, మొగిలి రాజేందర్, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలిడ్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ఉండాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్సిరిసిల్ల మున్సిపాలిటీ డీఆర్సీలో సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై అవగాహన కార్యక్రమం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సాలిడ్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ డీఆర్సీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) కేంద్రంలో సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు -2026 అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణలో భాగస్వామయ్యే అన్ని శాఖల అధికారులు కంపోస్ట్ షెడ్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు అనే నాలుగు విభాగాలుగా వ్యర్థాల వేరు చేయడాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే బల్క్ వ్యర్థాల ఉత్పత్తిదారులను గుర్తించి నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలులో



నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షర్బుద్దీన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రావణ్, స్వచ్ఛ భారత్ మిషన్ ఐఈసీ కన్సల్టెంట్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను సందర్శించిన కలెక్టం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్యను మరింత పెంచి అన్ లోడింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ లోడ్ అయిన వాహనాలను ధాన్యం లోడింగ్ కోసం ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తున్న తీరు, గోదాముల



సామర్థం వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వాహనాలను జాప్యం చేయకుండా లోడింగ్ చేసి తరలించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్శనలో పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్ తదితరులు ఉన్నారు.

వర్షాలు ముంచుకొస్తున్న వడ్లు పోకపోయే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వర్షాకాలం ఆరంభమైన వరి ధాన్యం తరలింపులో అధికారుల అలసత్వం కొట్టచ్చినట్లు కనబడుతుందని బిజెపి జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం ఆయా గ్రామాల్లో నున్న ధాన్యం నిల్వలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని 20కి పైగా గ్రామాలలో దాదాపు 100 లారీలకు పైగా వడ్లు కేంద్రాల్లో కుప్పలుగా పడి ఉన్నాయన్నారు.వర్షాలు ముంచుకొస్తున్న కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు.మండలంలోని అధికారులు కానీ,అధికార పార్టీ అంట కాగుతున్న ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదన్నారు.రైతుల కష్టాలు పట్టించుకునే నాథుడు లేక మండలంలోని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే వడ్ల సెంటర్లలో వడ్లు తూకము అయ్యేవిధంగా చూడాలని,యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బుట్టి మోహన్,కమటం శ్రీనివాస్,గొర్రె శ్రీనివాస్,నాయిని మోహన్,ఎర్రం బాలరాజు,గుండ ఎల్లయ్య,వంగపెల్లి రాజశేఖర రెడ్డి,సుధగోని సంతోష్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఈ నెల 14 న సిరిసిల్లలోజరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలనీ జిల్లా కార్యదర్శి నర్సయ్య పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ కార్మికులందరినీ సంఘటితం చేసి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందన్నారు.అలాగే ఉపాధి కార్మికులు పని టైంలో రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని,సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు కనీసం 600 రూపాయలు చెల్లించాలన్నారు.భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం కూలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు.జిల్లా మహాసభకు ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నల్ దాస్ గణేష్ కోడం రమణ,సావనపల్లి రాములు,సామ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

పోక్సో కేసులో కోర్టు సంచలన తీర్పునిందితుడుకి 20 ఏళ్ల జైలు శిక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఫోక్స్ కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, 5 వేల జరిమాన పడిన సంఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన (పోక్సో) కేసులో నిందుతుడికి 20 సంవత్సరాలు జైలు, రూ. 5 వేల జరిమాన విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గోరంటాల గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఇదే గ్రామానికి చెందిన కోటగిరి శ్రీనివాస్ అనే వ్యక్తి వేధింపులకి గురి చేయగా బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, అప్పటి సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ గారు వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన కోటగిరి శ్రీనివాస్ కి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 5 వేల జరిమాన విధించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇట్టి కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు మానిటర్నిగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెలను జిల్లా ఎస్పీ అభినందించారు.

విజయోత్సవ సభకు తరలిన మహిళలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు మండల మహిళా మణులు మంగళవారం తరలివెళ్లారు.సమాఖ్య లకు బస్సుల పంపిణీ.వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ,వడ్డీ లేని రుణాల పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంపు సంబంధిత జీవో విడుదల లాంటి కార్యక్రమానికి తరలి వెళ్లినట్లు ఏ పి ఎం కుమార స్వామి తెలిపారు.ఆదర్శ మండల సమాఖ్యకి కొనుగోలు చేసిన బస్సులో మండల సమాఖ్య మరియు గ్రామ సమాఖ్య అధ్యక్షులు వివోఏలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం కుమారస్వామి,మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య,కార్యదర్శి మమత,కోశాధికారి సరస్వతి,అకౌంటెంట్ మంజుల,ఆశ కార్యకర్తలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

11కేవీ లైన్ షిఫ్టింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో దశాబ్దాలుగా గ్రామస్తులను వేధిస్తున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది.ఇళ్ల పైనుండి ప్రమాదకరంగా వెళ్తున్న 11కేవీ విద్యుత్ లైన్లను తొలగించే పనులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు.ఇందుకోసం ప్రభుత్వం 9 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,దశాబ్ద కాలంగా నిలిచిపోయిన ఈ లైన్ షిఫ్టింగ్ పనులను పూర్తి చేయడం ద్వారా గ్రామంలోని ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతోందని పేర్కొన్నారు.ఇళ్లపై విద్యుత్ లైన్లు ఉండటం వల్ల గతంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.ఈ పనుల నిర్వహణలో గ్రామస్తులందరూ సహకరించాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకం



ద్వారా మొరపల్లి గ్రామానికి 60 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు.వీటి నిర్మాణానికి సుమారు 2.5 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు.వీటితో పాటు గ్రామంలోని తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు,శ్మశాన వాటికకు అవసరమైన సౌకర్యాలను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,సర్పంచ్ కట్ట రాజేందర్,స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కొల్వాయి అక్షర ఉన్నత పాఠశాలకు అభినందనల వెల్లువ

ఎండల టాపర్ హర్షినికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానం

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని ఖిఅక్షర ఉన్నత పాఠశాలఖి పదవ తరగతి ఫలితాల్లో సంచలన ఫలితాలతో అఖండ విజయ బేరి మోగించింది . ఈ విద్యా సంవత్సరం విడుదలైన ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని మోతుకూరి హర్షిని మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి, బీర్పూర్ మండల టాపర్‌గా నిలిచింది. ఈ అసాధారణ ప్రతిభ కనబరిచిన హర్షినిని, ఆమె తల్లిదండ్రులను జిల్లా మంత్రి, ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా శాలువా కప్పి, మెమెంటోతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. అక్షర పాఠశాల సాధించిన ఈ గొప్ప విజయానికి కారణమైన పాఠశాల యాజమాన్యాన్ని, నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. హర్షిని భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదువుకుని, సమాజంలో మంచి స్థాయిలో స్థిరపడాలని, తను ఎదగడమే కాకుండా భవిష్యత్తులో మరో పది మందికి సహాయం చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి స్తూ ఆశీస్సులు అందజేశారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థిని మండల టాపర్‌గా నిలవడం, మంత్రి స్వయంగా అభినందించడం పాఠశాల కుటుంబానికి ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ గౌరవం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించడానికి తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. తమ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, వారి ఎదుగుదలే తమకు అసలైన సంతోషమని అన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించడంలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిరంతర కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టాపర్ హర్షిని తల్లిదండ్రులు మోతుకూరి విజయ్ రజిత, కోల రాజు, చిలుముల లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

గాయపడ్డ ఉపాధ్యాయుడు రాజశేఖర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:తపస్ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు వోద్నాల రాజశేఖర్ కారు ప్రమాదంలో స్వల్ప గాయాలు కాగా మంగళవారం వారి స్వగృహం లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, సమీంద్ల శ్రీనివాస్,కౌన్సిలర్ చీటి లక్ష్మీ నారాయణ,వెంకన్న,తదితరులు ఉన్నారు.

నాచుపల్లిలో ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ సంప్రదాయ వేడుకలో భాగంగా గౌడ కులస్తులు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. గ్రామ వీధుల గుండా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ జాతర ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, కొండగట్టు మాజీ డైరెక్టర్ గాజుల శంకర్ గౌడ్, పల్లె రాంగోపాల్ గౌడ్, పల్లె రవి గౌడ్, కోల రవి గౌడ్, తాళ్లపెల్లి విక్రమ్ గౌడ్, సాయినాథ్ గౌడ్, రంజిత్ గౌడ్, గవాస్కర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన జగిత్యాల క్రీడాకారులు

జగిత్యాల టౌన్ వార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 15 బాలురు మరియు బాలికలకు సెలక్షన్స్ మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో బాక్సింగ్ క్రీడాకారుల వేయింగ్ నిర్వహించారు. ఇందులో తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి బాక్సింగ్ కు ఎంపిక చేయడం జరిగింది. ఇందుకు గాను జగిత్యాల నుంచి 3235 కేజీల బరువు విభాగం లో చింత గుణ తేజ్, 6164 కేజీల విభాగంలో శశాంక్ మరియు బాలికల విభాగంలో4043 కేజీల విభాగంలో కట్ట వాసవి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ కు ఎంపికయ్యారని కోచ్ నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరు జూన్ 13, 14 తేదిల్లో హైదరాబాద్ లోని ఉప్పుగూడ రైల్వే స్టేషన్ లో ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని ఆయనన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఖేల్ ఇండియా కోచ్ నల్ల నవీన్, కే. రవి కుమార్, జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాదం మహేందర్, గువ్వ శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్ లు అభినందించారు.

జగిత్యాల వార్త



13 వ వార్డులో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ 13 వ వార్డు లో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వార్డ్ కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 13. వార్డ్ ఆఫీసర్ మహిపాల్, ఆర్.బి అనంతలక్ష్మి శ్రీ, వసంత, వైష్ణవి, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజెన్లు సమాజ మార్గదర్శకులు

-జిల్లా రెవిన్యూ అధికారి కే. వై. ప్రసాద్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



సీనియర్ సిటిజెన్లు, పెన్షనర్లు సమాజ మార్గదర్శకులని జిల్లా రెవిన్యూ అధికారి కే. వై. ప్రసాద్ అన్నారు.జిల్లా రెవిన్యూ అధికారిగా నూతనంగా పదవీ భాద్యతలు స్వీకరించిన కే. వై. ప్రసాద్ ను అయన ఛాంబర్లో మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్లు కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించి స్వాగతించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ గతంలో రెవిన్యూ ఉద్యోగుల అధ్యక్షులుగా సేవలు అందించి రిటైర్ అయిన హరి అశోక్ కుమార్ ప్రస్తుతం సీనియర్ సిటిజెన్లు, పెన్షనర్లకు విశిష్ట సేవలు అందించడంను కొనియాడారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వివిధ మండలాల్లో సేవలు అందించి ప్రజా తహసీల్దార్ గా పేరొందిన కే. వై. ప్రసాద్ జిల్లా రెవిన్యూ అధికారిగా పదోన్నతి పై రావడం పట్ల తమ సంఘాల పక్షాన స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, వెల్ముల ప్రకాష్ రావు, బాలయ్య, సత్యనారాయణ, బత్తుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రెవిన్యూ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా రెవిన్యూ అధికారిగా ఇటీవలే విధులలో చేరిన శ్రీ కె.వై. ప్రసాద్ ని మంగళవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్వో కె వై. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులందరం సమిష్టిగా పని చేసి జిల్లా ను ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు సాహెద్ బాబు, రాజేశం, సుగుణాకర్, శరత్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి శ్రీ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి బదిలీ

-- ఇంచార్జీగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణరెడ్డి బదిలీ అయ్యారు. వైద్య ఆరోగ్య శాఖలో జరుగుతున్న సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయనను బదిలీ చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. హుజురాబాద్‌లో సుదీర్ఘ కాలంగా సేవలందించిన డాక్టర్ నారాయణరెడ్డిని వికారాబాద్ జిల్లాలోని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేశారు.

-- ఇంచార్జీ సూపరిండెంట్‌గా బాధ్యతల స్వీకరణ...

సాధారణ బదిలీల్లో భాగంగా డాక్టర్ నారాయణ రెడ్డిని పరిగి ఆసుపత్రికి బదిలీ చేసినప్పటికీ, హుజురాబాద్ ఆసుపత్రి సూపరిండెంట్ స్థానంలో ప్రభుత్వం ప్రస్తుతానికి ఎవరినీ పూర్తిస్థాయిలో నియమించలేదు. దీంతో ఆసుపత్రి పరిపాలనా విభాగానికి, రోగులకు అందే వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం అదే ఏరియా ఆసుపత్రిలో సీనియర్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డికి సూపరిండెంట్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. అధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఇంచార్జీ సూపరిండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



ముగిసిన వేసవి హాకీ శిక్షణ శిబిరం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గత నెల రోజులకు పైగా హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న వేసవి హాకీ శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ హాజరై శిక్షణ పొందిన విద్యార్థులను అభినందించి ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హాకీ క్లబ్ కార్యదర్శి ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, సీనియర్ క్రీడాకారులు చింత శ్రీనివాస్, గుడ్డేలుగుల సమ్మయ్య, సజ్జు, యేముల రవి కుమార్, సాధుల శ్యాం కుమార్, చౌడమల్ల రాజు, మాటూరి రాజేష్, కాయకంటి రాజేష్, గుడ్డేలుగుల ప్రదీప్, పల్లపు సాంబరాజు, మోటపోతుల వినయ్, కొండాల్ రెడ్డి, మల్లారెడ్డి రెడ్డి, నీరటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత ఎం.వి నరసింహారెడ్డి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎస్ కె ఎల్ ఎన్ ఆర్ బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత ఎం.వి నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల ఎస్ కె ఎల్ ఎన్ ఆర్ బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత ఎం.వి నరసింహారెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు కల్తీ కారం

పొడి, సుగంధ ద్రవ్యాల స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని శనివారం మార్కెట్ పరిధిలో కల్తీ కారంపొడి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మార్కెట్లోని గౌరిశెట్టి రమేష్, సిద్ధంశెట్టి చక్రపాణిలు కిరాణం !! సుగంధ ద్రవ్యాల దుకాణాల్లో జరిపిన సోదాల్లో భారీ మొత్తంలో కల్తీ



నిల్వలను కనుగొన్నారు.ఈ దాడుల సమాచారాన్ని వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు చేరవేయగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అంకిత్ రెడ్డి, రోహిత్ రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. టాస్క్ ఫోర్స్ బృందం వారి సమక్షంలో సుమారు 47 బస్తాల కారంపొడి , 2 బస్తాల పసుపు, 1 బస్తా ధనియాల పొడిని స్వాధీనం చేసుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు సదరు దుకాణాల నుండి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబొరేటరీకి పంపించారు. ఈ ల్యాబ్ పరీక్షల ఫలితాలు వచ్చే వరకు సదరు స్టాక్‌ను పూర్తిగా సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ సుగంధ ద్రవ్యాల అమ్మకాలపై పూర్తి నిషేధం విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఎస్సైలు మామిడాల సురేందర్, శ్రీకాంత్ కానిస్టేబుల్ సాయిదీప్ లు పాల్గొన్నారు.

పిల్లలను సర్కార్ బడిలో చేర్పించాలి ..

ఎంఈఓ రాపెల్లి శ్రీనివాస్ వెల్దిలో బడిబాట కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త:

తల్లిదండ్రులు తమ పిల్లల్ని సర్కార్ బడిలో నే చేర్పించాలని మానకొండూరు మండల విద్యాధికారి రాపల్లి శ్రీనివాస్ కోరారు. మంగళవారం మానకొండూరు మండల వెల్ది గ్రామంలో బడిబాట కార్యక్ర మంలో భాగంగా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ర్యాలీగా, ఇంటింటా తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రచారం జోరుగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. సర్కార్ బడిలో మంచి విద్యతోపాటు క్రమశిక్షణ లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, అల్పాహారం, దుస్తులు, నోట్ బుక్స్, షూ, టెస్ట్ బుక్స్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల చదువుకునే విద్యార్థులు నేడు క్రీడలలో జాతీయస్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాలు కూడా ముఖ్యమే అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే, వారిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాల చదువుకునే విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి ఒక మెడికల్ కిట్ కూడా ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. సర్కార్ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 4వ డివిజన్ దుర్వేడ్ శివారులో గల ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర



మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు అనంతరం మల్లన్న దేవాలయం నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు ఏర్పాటు చేసిన నూతన స్ట్రీట్ లైట్లను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే నగరపాలక సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం,ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని మంగళవారం డిఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ రేటు క్రమంగా తగ్గుముఖం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠపరచి, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. యూనిఫాంలు, బస్ ఫీజులు, స్పెషల్ ఫీజులు, పుస్తకాల ఫీజులు, వివిధ బ్రాండ్ల పేర్లతో వేల నుంచి లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రభుత్వం కఠిన నియంత్రణ చర్యలు తీసుకొని, విద్యాశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు... వంశీ, శివ, ఆకాష్, థామస్, తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయం..
ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఈ నియోజకవర్గంలో లేదు..

ఐదు మండలాల్లో..

80శాతం ఇండ్ల నిర్మాణం పూర్తి.. ఊరురా..

గృహాప్రవేశాల సంబరాలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

నాటి పూర్వ కాలం నుండి నేటి ఆధునిక సమాజం వరకు తెలంగాణ పల్లెల్లో.. శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఉండడం ఆ గ్రామానికి తెలంగాణ ప్రజలు శ్రీరామరక్షగా భావిస్తారు. గ్రామానికి ఎలాంటి భూత, ప్రేత, పిశాష, బ్రహ్మ రాక్షస పీడలు సోకకుండా ఆంజనేయస్వామి గ్రామాలను దుష్టపీడల నుండి గ్రామాన్ని కాపాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా సుఖశాంతులతో ఉండే విధంగా గ్రామాలకు క్షేత్రపాలుకునిగా ఆయా ప్రాంతాల ప్రజలు పూజిస్తుంటారు. అలాంటిది కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని 107 గ్రామాలలో రెండు మున్సిపాలిటీల పరిధిలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలు ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామమంటూ ఉండదు అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 2రెండు సంవత్సర కాలంలో నిరుపేద ప్రజల కోసం సంకల్పించిన గొప్ప ఆశయం, నీడలేని నీరుపేదలకు ఇందిమ్మ గృహా నిర్మాణం కింద నియోజకవర్గంలో ఐదు మండలాలకు, రెండు మున్సిపాలిటీలకు మొత్తం 3500 ఇండ్లు కేటాయించారు. ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులకు దశల వారిగా ప్రభుత్వం వారి ఖాతాలలో సొమ్ము జమచేస్తూ పోయింది. రాష్ట్ర ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి ఎంపికిపోలు, గ్రామ కార్యదర్శులు ఇండ్ల నిర్మాణాన్ని పలు దఫాలుగా సందర్శించి నిర్మాణాలను పరిశీలిస్తూ ఆన్‌లైన్ ఆప్‌లో ఆ ఇంటి నిర్మాణ పోటోలను అప్లోడ్ చేయడంతో ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలలో సొమ్ములు జమ అవుతూ వచ్చాయి.

ఇప్పటికి అనేక గ్రామాలలో నిర్మాణాలు పూర్తయి అంబారన్నంటే సంబరాలతో లబ్దిదారులు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు, కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నేతల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంబోత్సవాలు, గృహా ప్రవేశాలు ఘనంగా జరుగుతు వస్తున్నాయి. పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్‌లు పూర్తికాగా, కొద్ది శాతం గ్రామాలలో నిర్మాణాలు గోడల వరకు లేచాయి. ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తున్న 5లక్షల రూపాయల సొమ్ముతో లబ్దిదారులు మార్కెట్‌లో ఇనుప సలాక, సిమెంట్, ఇతర సామాగ్రి, ధరలు పెరిగిపోవడంతో ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులు మరికొంత సొమ్ము వారి చేతిలో నుండి పెట్టుకుని ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసుకుంటున్నారు. చాలా గ్రామాలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులు ఇంటికి రంగులు వేసుకుని ప్రభుత్వం నుండి రావల్సిన చివరి బిల్లు కోసం ఎదురుచూస్తున్నారు. ఎక్కడ చూసిన నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం యుద్ద ప్రాతిపదికన నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితం ఇందిరమ్మ ఇండ్ల రెండోవ దశ కింద హుజురాబాద్ నియోజకవర్గానికి మరో రెండు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. ఇప్పటికే ప్రభుత్వ అధికార యంత్రాంగం గ్రామాగ్రామాన కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా నిలువ నీడలేని పూరి గుడిసెలు, రేకుల షెడ్‌లలో నివాసం ఉంటున్న అర్హులైన నిరుపేదలను నిష్పాక్షపాతంతో గుర్తించడం జరిగింది. ఇప్పుడు మంజూరైన 2000 ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు, రెండు మున్సిపాలిటీలకు అక్కడ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు గ్రామాల వారిగా కేటాయింపులు చేపట్టారు. మొదటి దశలో నియోజకవర్గంలో మంజూరైన లబ్దిదారులు పలు గ్రామాలలో వారి వారి కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఇండ్లు నిర్మించుకోలేని వారు 383మంది ఉంటారని అధికారులు వెల్లడించారు.

పేదలు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లు.. ప్రారంభించడం నా అదృష్టం.. ప్రణవ్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పక్షపాత దోరణి లేకుండా అన్ని నియోజకవర్గాలతో ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశలో 3500ఇండ్లు మంజూరు చేయడం రెండోవ దశ కింద మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, నిష్పాక్షపాతానికి నిలువెత్తు దర్పణమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు అన్నారు. జిల్లా మంత్రుల, జిల్లా పార్టీ అధ్యక్షుల సహాకారంతో హుజురాబాద్ నియోజకవర్గానికి ఆశించిన మేరకంటే ఎక్కువగానే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఈ నియోజకవర్గంలో ఉన్న అవసరాల దృష్ట్యా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు పెద్దల సహాకారంతో హుజురాబాద్ నియోజకవర్గానికి తీసుకుని వస్తానని ప్రణవ్‌బాబు ధీమా వ్యక్తం చేసారు. రెండు మాసాలుగా గ్రామాలలో, పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్దిదారులు వారి కళ్లల్లో ఆనందబాష్పాలు చూడడం వారి చిరకాల కోరిక నేరవేరిందని ప్రజలు తనను హక్కున చేర్చుకోవడం, తాను గృహా ప్రవేశాలలో విరివిగా పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఓడితల ప్రణవ్ ఆనందం వ్యక్తం చేసారు. ఈ రెండు వేల ఇండ్లతో పాటు మొదటి దశలో ఇండ్లు నిర్మించుకుని 383 ఇండ్లను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తిరిగి ఆ ఇండ్లను అవసరం ఉన్న వారికి కొత్త ప్రోసిడింగ్ తీసుకువస్తామని ప్రణవ్ అన్నారు.

నియోజకవర్గంలో పేదలు, మధ్యతరగతి కుటుంబాల వారు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని నేరుగా అర్హులైన పేదలందరికి మీ గ్రామంలోని ఇండ్లకు వచ్చి ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ ప్రోసిడింగ్ పత్రాలను అందజేస్తామని ఓడితల ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అభయం ఇచ్చారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన, పట్టణానికి వెళ్లిన శ్రీ ఆంజనేయాస్వామి ఆలయాలు, నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లు గ్రామాగ్రామాన దర్శనమిస్తున్నాయని ప్రణవ్‌బాబు హర్షం వ్యక్తం చేసారు.



బడిబాట పట్టిన కొరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు.....

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించండి.....

ప్రధానోపాధ్యాయుడు దప్పెట రవీందర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దప్పెట రవీందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ఇంటింటికి బడిబాట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దప్పెట రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపిస్తే కలిగే లాభాలను తల్లిదండ్రులకు వివరించారు.ఈ సంవత్సరం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రభుత్వ ఆదేశానుసారము ప్రారంభిస్తున్నామనీ తెలిపారు.ఈ పాఠశాలకు ఒక టీచర్, ఒక ఆయాను నియమించడం జరుగుతుందనీ అన్నారు.ప్రీ ప్రైమరీ విష్నయ పైన తల్లిదండ్రులతో సన్నాహక సమావేశము ఏర్పాటు చేశారు.కోరపల్లి గ్రామంలోని బడి ఈడు గల పిల్లలందరిని ప్రభుత్వ బడికే పంపాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దబ్బెట రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం, సంగసాని కుమారి,సిఆర్పి గుర్రప్ప, రేఖ, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ దుకాణాలపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియాలోని పలు ప్లాస్టిక్ విక్రయించే దుకాణాలపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న వాటిని పట్టుకున్నారు. పలు దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. మరికొందరిని మొదటి తప్పుగా భావించి హెచ్చరించి మరోసారి నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయించరాదని అన్నారు. ఈ దాడుల్లో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ పోలు వినయ్, ప్రతాప రాజు, కుమారస్వామి పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



కార్మిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి...

సిఐటియు జిల్లా కార్యదర్శి.

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాలను సవరిస్తూ 30052026న జీఓ ఎంఎస్ నెం.6ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మూడు జోన్లుగా, కార్మికులను 4 కేటగిరీలుగా విభజించింది. హుజురాబాద్, జమ్మికుంట ఏరియాలోని సీడ్ మిల్లులు, కాటన్ జిన్నింగ్ మిల్లులు, పాల డైరీలు, సా మిల్లులు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్, పెట్రోల్ బంకులు, హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ లలో ఈ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంటలోని స్థానిక సిఐటియు ఆఫీసులో సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఆర్టిసి సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని, పెండింగ్ సమస్యలపై కార్మిక సంఘాలతో ఈడి కమిటీ చర్చలు జరుపాలి. విద్యుత్ బస్సు ఆర్టిసీ నడిపేలా విధాన మార్పులు చేయాలి. ఉద్యగ భద్రత కల్పించాలి. మహాలక్షి మ్ పథకం కింద ఆర్టీసీకి రావలిసిన బకాయిలు చెల్లించాలని కోరారు. విద్యుత్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు డిస్కాం అనే పేరుతో కొత్త డిస్కాం ఏర్పాటు చేసింది. ఇది రైతులకు, సామాన్య, మధ్యతరగతి వినియోగదారులకు తీవ్ర నష్టదాయకమైందని దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కాంలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.45,398 కోట్లను వెంటనే విడుదల చేయాలని సిఐటియు కోరుతుందన్నారు. ఆశా వర్కర్లను కనీస వేతనం రూ.18,000/ పెంచి, రూ.50 లక్షల బీమా, రూ.50,000 మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్లు తదితర సౌకర్యాలు అమలు చేసి, కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/ పారితోషకాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.బిసిడిఎస్ ను బలోపేతం చేయాలని, ఫ్రీ ప్రైమరీ, పిఎంశ్రీ విద్యను అంగన్వాడీలకే ఇవ్వాలని, రూ.18,000/ కనీస వేతనం చెల్లించాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి పని భారాన్ని తగ్గించాలి. వేధింపులు ఆపాలి. 104 సిబ్బందికి 14 నెల వేతనాలు బకాయిలు చెల్లించాలి. పేషంట్ కేర్, శానిటేషన్ సెక్యూరిటీ తదితర ప్రభుత్వ హాస్పటల్స్‌లోని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ పని విధానం రద్దు చేసి 5 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, 2వ పిఆర్సీ ప్రకారం కనీస వేతనం నిర్ణయించి, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు కల్పించాలని, అనారోగ్యానికి గురైన వారికి, 60 సంవత్సరాలు పైబడిన, ప్రమాదంలో మరణించిన, లాంగ్ అబ్సెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని అన్నారు. భవన నిర్మాణం కార్మికులకు (సిఎస్సీ) హెల్త్ టెస్టులు రద్దు చేసి, ఇన్సూరెన్స్ కంపెనీల ఇచ్చిన స్కీంలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యల పట్ల నిరక్ష్య ధోరణితో ఉన్నది. ఈ నేపథ్యంలో కార్మికులు మరిన్ని సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, రావుల ఓదెలు, పుల్లూరి రాములు, సాగర్ల కుమార్, బోళ్ళ రాజు, కోండ్ర క్రాంతి, మారేపల్లి కిరణ్, మదనయ్య లతో పాటు మండల కమిటీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

పోలీసుల చే వాహనాల తనిఖి..

వీణవంక, ప్రభాత వార్త:

వీణ వంక పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో వాహనాలను విస్తృతంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా వారు వాహనాల ఫిట్నెస్,ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లను తనిఖి చేశారు.

పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

పెద్దపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి సతీష్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ ఉత్పత్తుల వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు పెద్దపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి సతీష్ కుమార్ తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా అంతర్గాం మండలం కుందనపల్లి, మంథని మండలం ఖాన్సాపేట్ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు అంతర్గాం మండలం, కుందన్‌పల్లి గ్రామంలో అర్బన్ ఫారెస్ట్ పార్కులో స్థానిక గ్రామస్తులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీపురు గడ్డి, తేనె, జిగురు, ఇప్ప పూలు వంటి అటవీ ఉత్పత్తుల ద్వారా విలువ ఆధారిత కార్యకలాపాలు, మరియు అర్బన్ ఫారెస్ట్ పార్కు ప్రాంగణంలో వర్మీ కంపోస్ట్ తయారీ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది మరియు 62 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. మంథని అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్ ఖాన్సాపేట్ గ్రామస్తులకు కూడా అటవీ ఉత్పత్తుల సేకరణ, వర్మీ కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఖాన్సాపేట్ సర్పంచ్, ఉప



సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, 38 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అడవులపై ఆధారపడి జీవించే గ్రామస్తులు అటవీ ఉత్పత్తులను సేకరించేటప్పుడు పర్యావరణానికి హాని కలగకుండా, శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అడవుల సంరక్షణతో పాటు, వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రీయ ఎరువుల తయారీ ద్వారా అదనపు ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, తిరుపతి, నర్సయ్య, రవి, శ్రీకాంత్, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు

పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



పేదల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 66,07,656 రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారుఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ ఒకే సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కళను నెరవేరుస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని జూన్ చివరి నాటికి రెండో విడత కింద అదనంగా 2,000 ఇళ్లను ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో జనాభాను బట్టి అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మృగశిర కార్తె ప్రారంభమైనందున రైతులు ఆలస్యం చేయకుండా నార్లు పోసుకోవాలని. తక్కువ రోజుల్లో (105 రోజుల్లో) చేతికొచ్చే వరి రకాలను ఎంచుకోవాలని కోరారు. వరికి ప్రత్యామ్నాయంగా పత్తి, మొక్కజొన్న, కందులు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని. వీటికి పూర్తి స్థాయిలో మద్దతు ధర కల్పిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య దర్శన్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, , పలు గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సత్తయ్య గౌడ్ అరెస్టుపై బీఆర్ఎస్ ఆగ్రహం

మంత్రి శ్రీధర్ బాబుపై మాజీ ఎమ్మెల్యేల తీవ్ర విమర్శలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్తయ్య గౌడ్ అరెస్టు వ్యవహారం రాజకీయంగా దుమారం రేపింది. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో సత్తయ్య గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, కోరుకంటి చందర్ కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరుపై మండిపడ్డారు.సత్తయ్య గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసులో బలమైన ఆధారాలు లేకపోవడంతో న్యాయపరంగా నిలవలేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారాన్ని అడ్డం పెట్టుకుని మంథని నియోజకవర్గంలో రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారని పుట్ట మధు ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేయడానికి పోలీసు వ్యవస్థను వినియోగిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను ప్రస్తావించినా, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినా కేసులు పెట్టడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని వ్యాఖ్యానించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్షాలపై ఒత్తిడి పెరిగిందని, బీఆర్ఎస్ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని వేధింపులు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన



గుణపాఠం చెబుతారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అదుపులో ఉండేదని, ప్రస్తుతం పోలీసుల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాల్సిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్నారనే భావన ప్రజల్లో పెరుగుతోందని పేర్కొన్నారు.ముత్తారం ప్రాంతానికి చెందిన బండరాజు ఆత్మహత్య వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ నాయకుడిపై చర్యలు తీసుకోకుండా, బీఆర్ఎస్ నాయకులపై మాత్రం వేగంగా కేసులు నమోదు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పోలీస్ కమిషనర్‌ను కలిసి పూర్తి వివరాలు తెలియజేస్తామని వెల్లడించారు.సత్తయ్య గౌడ్ అరెస్టు వ్యవహారం జిల్లాలో రాజకీయ వేడిని మరింత పెంచగా, అధికారప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. పోలీసులు చట్టపరమైన విధుల్లో భాగంగానే చర్యలు తీసుకున్నామని చెబుతుండగా, బీఆర్ఎస్ మాత్రం ఇది రాజకీయ వేధింపులలో భాగమేనని ఆరోపిస్తోంది. దీంతో ఈ వివాదం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరిని సోమవారం స్థానిక కోర్టులో హాజరుపర్చగా విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మంజుల నిందితులకు శిక్ష విధించారు. గొట్టే పవన్ కుమార్, గోసుకుల అశోక్ కు 2 రోజులు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడుపుతూ రోడ్లపై ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఉద్దేశంతో కోర్టులు ఇటువంటి కఠినశిక్షలను విధిస్తున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జరిమానాతో పాటు జైలు శిక్ష లేదా ఇటువంటి సామాజిక విధుల శిక్ష పడటం ఖాయమన్నారు.

పెద్దపల్లి వార్త

సీఎం సభకు తరలిన మహిళా సంఘాలు

కాల్వశ్రీరాంపూర్ - ప్రభాతవార్త:



మండలంలోని మహిళా సంఘాలు హైదరాబాదులో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు మంగళవారం బస్సులో తరలి వెళ్లారు. మహిళా సంఘాలకు సమావేశం అనంతరం ప్రభుత్వం అద్దె బస్సులు ఇవ్వనున్న సందర్భంగా మహిళా సంఘాలు సమావేశానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం మండల అధ్యక్షురాలు రజిత, ఏపిఎం లవ కుమార్, సీసీ శారద, ఏఎన్ఎం సరోజన, మహిళా కానిస్టేబుల్ రజని, ఐకెపి సిబ్బంది చంద్రకళ, తాజుద్దీన్ సీఏలు మహిళా సంఘాల గ్రూపు లీడర్లు తరలి వెళ్లారు.

ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జెఏసి నాయకులు నిరసన

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం లేబర్ గేట్ ముందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం తొలి షిఫ్ట్ 6 గంటల నుంచి జనరల్ షిఫ్ట్ 10 గంటల వరకు జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.జూన్ 8 నుంచి జూన్ 10 వరకు తమ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చొరవ చూపే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.సమస్యలను పరిష్కరించడంలో ఎన్టీపీసీ యాజమాన్యం నిరక్ష్య వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు.సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని, అందుకు ఎన్టీపీసీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని జాయింట్ యాక్షన్ కమిటీ-యునైటెడ్ ఫోరం హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో భూమల చందర్, చిలుక శంకర్, నాంపాని శంకర్, ఆర్. లక్ష్మారెడ్డి, రాధారపు రాజమల్లయ్య, ఇజ్జగిరి భూమయ్య, చింతల సత్యం, దండపాణి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్, బుచ్చన్న, టి. సత్యనారాయణ, ఆర్. లక్ష్మణ్, ఎండి జమీల్, పురుషోత్తం తదితర నాయకులు పాల్గొన్నారు.

కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి 9, 10 తేదీల్లో భారీ డ్రైవ్

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10 తేదీలలో భారీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కతార్‌లోని ప్రతిష్టాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల నియామకం కోసం ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బి.ఎస్సీ లేదా జి.ఎన్.ఎం నర్సింగ్ పూర్తి చేసి, కనీసం రెండు సంవత్సరాల నర్సింగ్ అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు 9440052081, 9440051763, 9440052592, 9440049645 నంబర్లలో సంప్రదించాలని, తమ సి.వి. లను మెయిల్‌కు పంపవలసిందిగా జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సులు సౌకర్యాలపై ఎమ్మెల్యే మేడిపల్లి సమీక్ష

మోడల్ స్కూల్స్ స్కైనైట్ హాల్ట్

బస్సులు పునరుద్ధరించాలి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లో ఆర్టీసీ బస్సులు, ఇతర సౌకర్యాలపై మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్టిసి అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లో ఆర్టీసీ బస్సులు ఇతర సౌకర్యాలపై అధికారులకు ప్రతిపాదనలు వివరించారు. కెనాలపై ప్రమాదాలకు అవకాశం ఉన్నచోట అల్యూమినియం సేఫ్టీ వాల్స్ నిర్మించాలని కోరారు. మోడల్ స్కూల్స్ లలో నైట్ హాల్ట్ బస్సులు పునరుద్ధరించి ప్రయాణ సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలని ఎమ్మెల్యే సత్యం కోరారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో బస్ స్టాప్ లా ఏర్పాటుతోపాటు బస్ స్టాప్ లలో నీటి సౌకర్యం, టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు సమయాల కనుగుణంగా బస్సులను తిప్పుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు బస్సులు నడిపించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు సూచించారు.



పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చొప్పదండి ముసిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి పట్టణం లోని మల్లన్నపల్లి గుట్ట వద్ద గల డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, డంపింగ్ యార్డ్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిషనర్ కీర్తి నాగరాజు ల సమక్షం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ లు గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్,వడ్నూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ సహాయకులు ఎన్నం అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్. శివాని తో పాటు వార్డు అధికారులు, ముసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సత్యం సహకారంతో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తా

మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్

మల్యాల, ప్రభాతవార్త



చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం సహకారంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వం పథకాలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తానని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు, కార్యకర్తలకు బలం, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మేడిపల్లి సత్యం అభివృద్ధికి చిరునామా అని ఆయన అన్నారు, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే సత్యం కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

అంజన్న దర్శనానికి భక్తుల వరద

మల్యాల/ప్రభాతవార్త జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది, వేసవి సెలవులు ముగుస్తున్నందున వివిధ ప్రాంతాల నుండి భక్తులు తమ పిల్లలతో కొండగట్టుకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు, అంతేకాకుండా, క్షేత్రపాలకులైన శ్రీ బేతాళ స్వామి వారి ఆలయంలో కూడా వారు దర్శించుకున్నారు, మంగళవారం ఒక్కరోజే సుమారు 25 వేల మందికిపైగా భక్తులు కొండగట్టు స్వామివారి దర్శనానికి తరలివచ్చినట్లు అంచనా,,

పూలే... జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ లో సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా సుందరీకరణ కూడళ్ల లో ముఖ్యంగా గుమ్లాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలు పెట్టాలని కోరుతూ మంగళవారం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, కమిషనర్ కీర్తి నాగరాజు ల కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడారి గంగారాజు, కడారి రాజలింగం, కళ్లేపల్లి భీమరాజు, కొత్తురి వీర్ కుమార్, పెద్దేల్లి అనిల్, నరేష్ రావణ్, అనంతుల నరేష్, కొత్తూరి సన్నీ, పులిపాక సాయికుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

భక్తురాలి హ్యాండ్ బ్యాగ్ ను అప్పగించిన కొండగట్టు పోలీసులు

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి మంగళవారం జగిత్యాల నుండివచ్చిన స్నేహ అనే భక్తురాలు ఆలయంలో భక్తుల రద్దీ మూలంగా తన వెంట తెచ్చుకున్న హ్యాండ్ బ్యాగ్ జారిపోగా, ఆమె వెంటనే అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించింది, దీంతో పోలీస్ అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హోం గార్డ్ నన్నువాలా వెంకటేష్ భక్తురాలు పోగొట్టుకున్న బ్యాగు గురించి మైక్ అనౌన్స్మెంట్ చేయించి అనంతరం ఆయన ఆల్నయ లో పరిసరాలను పరిశీలించగా ఆమె బ్యాగ్ దొరకడంతో వెంటనే సంబంధిత భక్తురాలును విచారణ జరిపిన అనంతరం అట్టి బ్యాగును అందులోని సెల్ ఫోన్ ను స్నేహకు అందించారు, కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు,

వేసవి దుక్కులు దున్నితే ఎంతోమేలు

భూమికి బలం...రైతుకు అధిక లాభాలు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



యాసంగి పంటలు ఇప్పుడిప్పుడే పూర్తవుతున్నాయి కావున భూములు ఖాళీగా ఉంటాయి మండుటెండలో భూములను దుక్కి దున్నించడం వలన భూమికి బలం చేకూరి అధిక దిగుబడులు సాధించవచ్చు అని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రైతులతో కలిసి దుక్కుల ను పరిశీలించారు. ఈ ప్రక్రియ రైతులకు దీర్ఘకాలిక లాభాలు అందించే వ్యవసాయ యాజమాన్య చర్యగా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ సూచించారు. చొప్పదండి మండలం రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ వివరిస్తూ యాసంగి పంటల కోత పూర్తి కాగానే భూములను నాగాళ్లతో దున్నించడం ద్వారా భూమిలో ఉన్న క్రిమి కీటకాల గుడ్లు, లార్వాలు ఎండకు నశించిపోతాయి.అదే సమయంలో మట్టిని తింటూ భూములను సారవంతం చేసే వానపాముల సంఖ్య పెరుగుతుంది.వానపాములను రైతులకు వ్యవసాయంలో స్నేహితులు అనే పేరు ఉంది.దీంతో వానపాముల సంతతి పెరిగి నేల గుల్లగా మారుతుంది. భూమిలో వానపాములు సొరంగాలు తయారు చేయడం వల్ల నీరు గాలిలోపలికి చేరడం వల్ల భూసారం పెరగడానికి సహాయపడుతుంది అని దీని ద్వారా ఎరువుల వాడకం తగ్గి, రైతులకు పెట్టుబడి తగ్గే అవకాశం ఉంది అని తెలిపారు.

దుక్కి దున్నడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ భూమిని వేసవిలో దున్నడం వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుందని, భూమి కోతకు గురికాకుండా ఉండి, భూమి పై పొరలు కిందకు, కింద పొరలు పైకి తిరగబడి నేల సారవంతం అవుతుందని, భూమిలో ఉండే మొండి జాతి కలుపు మొక్కల దుంపలతో పైకిలేవడా దుక్కి దున్నడం వల్ల కలుపు బెడద తగ్గుతుందని, భూమిలో నిద్రావస్థలో ఉన్న పురుగు కీటకాల క్రొవ్వ దశలు నశించబడి తదుపరి పంటల మీద చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. వేసవిలో దున్నడం వలన గత పంటకు నెండిన ఆకులు చెత్త నీళ్లతో కలిసిపోయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, ఎండు తెగులు ఉన్న ప్రాంతాల్లో వేసవి దుక్కులు చేస్తే భూమిలోని శిలీంధ్రాలు నశించి తర్వాత పంట కాలానికి ఈ తెగులు తీవ్రత చాలా వరకు తగ్గుతుంది.

రైతన్నలు వేసవి దుక్కులు దున్నుకోవాలి,

వేసవి దుక్కులు దున్నుకోవడంతో మంచి ఫలితాలు సాధించవచ్చు. వేసవి దుక్కులు దున్నడం వల్ల నేలలోని నీరు బాగా ఇంకి భూమి బాగా గుల్లబారి తరువాత వేసే పంటలకు ఉపయోగపడుతుందిఅన్నారు. పంట మొక్కల వేర్లు లోనికి పోయి తేమను పీల్చుకాలను ఎక్కువ శాతం అందుకొని దిగుబడులు పంట నాణ్యత పెరుగుతాయి.ప్రతి ఏటా వేసవిలో భూములు ఖాళీగా ఉండటంతో వేసవి దుక్కులు ట్రాక్టర్ కల్టివేటర్ సహాయంతో దున్నించాలి, వర్షాలు ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు మొదలు పెట్టుకోవచ్చు అన్నారు. వేసవి దుక్కులు దున్నితే చీడపీడలు కలుపు మొక్కల బెడదా ఎక్కువగా ఉండదు. దీంతో ఖర్చు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయదారులు, రైతన్నలకు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ సూచించారు.

మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా బత్తిని శ్రీనివాస్ నియామకం

మల్యాల/ ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తోంది, గత కొద్దిరోజులుగా మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో ఎ ట్టకేలకు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పేరును ఖరారు చేశారు, ఈ మేరకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను మండల పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో నియామకం కపత్రాన్ని అందజేసి అభినందించారు,

పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

శివ వైన్స్ నుండి సుభాష్ నగర్ బైపాస్ వరకు త్వరలోనే తారు రోడ్డు నిర్మాణం

రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణ సుందరీకరణలో భాగంగా రహదారుల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టింది. పట్టణంలోని శివ వైన్స్ నుంచి సుభాష్ నగర్ రెండవ బైపాస్ రోడ్డు వరకు పూర్తిగా గుంతలమయంగా మారిన రహదారి పునరుద్ధరణ పనులను వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం మున్సిపల్ కమిషనర్ తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు.. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, తక్షణమే గుంతలను పూడ్చివేసి ప్రజలకు సౌకర్యవంతమైన తాత్కాలిక రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఇదే రహదారిపై శాశ్వత ప్రాతిపదికన తారు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని చైర్మన్ వెల్లడించారు. స్థానిక ప్రజల రవాణా అవసరాలతో పాటు, రాజన్న దర్శనార్థం వచ్చే భక్తులు, విఐపి దర్శనాలకు వచ్చే ప్రముఖులు అత్యధికంగా ఈ మార్గం గుండానే ప్రయాణిస్తారని, అందుకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించారని తెలిపారు. మున్సిపల్ యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, సుందరీకరణ పనులకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కులేరు చిన్నయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానం చేశారు. ఆయన వెంట సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ లు సాసాల మల్లారెడ్డి,అజీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లాల రాంరెడ్డి, గుమ్మడి అమూర్తయ్య, నాందేడపు సాగర్, నార్ల ప్రేమ్ చందు, లింగారెడ్డి, మాదాసు రాజు, జవాజి బాలయ్య, స్థానికులు ఉన్నారు.

డిటిఎఫ్ జగిత్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షులుగా దాశెట్టి రవీందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

డిటిఎఫ్ జగిత్యాల జిల్లా 5వ వార్షిక కౌన్సిల్ సమావేశం మంగళవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల సంతోష్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా సభ్యుల చర్చ అనంతరం సభ ఆమోదించింది. డీటీఎఫ్ నిర్మాణానికి సభ్యులంతా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.డిడిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ.శ్యామ్ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నాశతన్ పరిశీలకులుగా వ్యవహరించగా, డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం. రఘు శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ

అధ్యక్షులుగా దాశెట్టి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గట్ల సంతోష్, ఉపాధ్యక్షులుగా ఇంద్రాల రమేశ్వర్, ఐత పద్మ, రాథోడ్ నాందేవ్, కార్యదర్శులుగా నీలం సంపత్, మొగిలి గంగరాజం, గడప రాజేందర్, ఎం.రవీందర్, ఆడిట్ కన్వీనర్‌గా వేముల రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎన్నం రాంరెడ్డి, వి . లతా దేవి, ఎండి రజాక్ తదితరులు ఎన్నికయ్యారు.సమావేశంలో రవీందర్ రెడ్డి, నరేందర్, రాజేందర్, సంపత్, రమేశ్వర్, నాందేవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తిని మరింత బలపేతం చేస్తాం

-కొత్త బస్సు ప్రారంభం

చందుర్తి / ప్రభాతవార్త



మహిళల ప్రయాణ సౌకర్యాలను మరింత మెరుగుపర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహిళా శక్తి పథకం కింద కొత్త ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం హైదరాబాదులో మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా చందుర్తి మండలం నుండి స్వసక్తి మహిళలు బస్సులో బయలుదేరారు, ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళలను మరింత బలోపేతం చేసే విధంగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సుల ప్రారంభ కార్యక్రమం జరగనుండగా చందుర్తి మండలం నుంచి మహిళా సంఘాల ప్రతినిధులు, సమాఖ్య సభ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు,మహిళల సాధికారత, భద్రత, సౌకర్యవంతమైన రవాణాకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సభ్యులు పేర్కొన్నారు.కొత్త బస్సుల ప్రారంభంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు మరింత మెరుగైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఖిమహిళా శక్తిఖి మరో కీలక మైలురాయిగా నిలుస్తుందఅన్నారు, ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

తుంగూరు కేజీబీవీలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి ఎమ్. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో ప్రస్తుతం ఇంగ్లీష్1, ఫిజికల్ సైన్స్ 1, సోషల్ స్టడీస్1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణతతో పాటు, బి.ఎడ్ మరియు టెట్ అర్హత కలిగి ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు. బోధనా అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయబడుతున్నాయని, కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో జూన్ 12వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోపు బీర్‌పూర్ (తుంగూర్) కేజీబీవీ పాఠశాలలో నేరుగా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీలు మరియు ఇతర వివరాల కోసం 80082 99004 నంబర్‌లో సంప్రదించాలని కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

వేములవాడ వార్త

ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్, బిజెపి మొండి వైఖరి

మాజీ సర్పంచి దుమ్ము ఆనంద్

చందుర్తి / ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్, బిజెపి పార్టీలు మొండి వైఖరి అవలంబిస్తున్నారని రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య అన్నారు, చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు సందర్శించడం సరికాదన్నారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కొనుగోళ్ల ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు, ధాన్యం మేమే కొంటున్నామని బిజెపి పార్టీ,,లేదు మేమె కొంటున్నాము అని కాంగ్రెస్ పరస్పర ఆరోపణలు చేసుకోవడం సరికాదన్నారు, ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేసి రైతులను ఆదుకోవలసిన బాధ్యత కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలపై ఉందన్నారు.

బిర్సా ముండా వర్ధంతి వేడుకలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనమహానాయకుడు బిర్సా ముండా 126వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సర్పంచ్ నరేష్ నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని జై సేవాలాల్ భూక్యా రెడ్డి గిరిజన తండాలో ఏర్పాటుచేసిన బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, భూముల పరిరక్షణ కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక అభివృద్ధి, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గిరిజన సంస్కృతిని సంప్రదాయాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మహిళలను చేతి వృత్తి (అల్లికలతో) తయారు చేసే గిరిజన వస్త్రాలను రేపటి తరానికి అందించడానికి మహిళలకు ప్రత్యేక రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు శారద బాయి, సరిత ,సీఏ రాజేశ్వరి, మహిళా సంఘ సభ్యురాలు అమృత, మేన , పులా బాయి, మాజీ సర్పంచ్ ప్రమీల, మహిళలు ఉన్నారు.

దుబాయి రోడ్డుప్రమాదంలో మెటుపల్లి వాసి మృతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



షార్జా కేంద్రంగా ఉన్న ఓ అల్యూమినియం గ్లాసుల పరిశ్రమలో పని చేస్తున్న మెటుపల్లి పట్టణంలోని గాజులపేటకు చెందిన అబ్దుల్ రఫీక్ (37)అనే వ్యక్తి మంగళవారం దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.వివరాల్లోకి వెళితే.. రఫీక్ గత 11నెలల క్రితం దుబాయ్ వెళ్లగా.. విధులు ముగించుకుని మినీ బస్ లో రూమ్ కు చేరుకునే క్రమంలో ఆగి ఉన్న ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న బస్ దీకొనడంతో రఫీక్ మృతి చెందాడు. మృతునికి భార్య రజియాబేగం ,కూతురు రిదా ఉండగా.. మృత దేహాన్ని స్వదేశానికి తరలించడానికి కాన్సులేట్ అధికారులు మృతుని కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

అత్యవసర కేసులు వస్తే వెంటనే స్పందించాలి

పెద్దపల్లి జిల్లా 108 కో ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి

ముత్తారంలో 108 అంబులెన్స్ తనిఖీ చేసిన సిబ్బంది

ముత్తారం, ప్రభాతవార్త:

అత్యవసర కేసులు వచ్చిన వెంటనే స్పందించాలని పెద్దపల్లి జిల్లా 108 కో ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 108 అంబులెన్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ముత్తారం మండలంలో అందిస్తున్న వైద్య సేవలు, అంబులెన్స్ లోని వైద్య పరికరాలు, ఔషధాల లభ్యత, సిబ్బంది పనితీరు, పలు



రికార్డులను పరిశీలించి సేవల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమయస్ఫూర్తితో సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీల ప్రసవ సమయ అత్యవసర పరిస్థితులు, వేసవి కాలంలో పెరుగుతున్న వడదెబ్బ కేసుల నేపథ్యంలో ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కొంక సాగర్, పైలట్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఏఎంసి మాజీ చైర్మన్ అరెస్టు క్రమంలో ఉద్రిక్తత

గాయపడిన మాజీ ఏఎంసీ చైర్మన్ తల్లి

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం నాగ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, కమాన్‌పూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్‌ను తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకునే క్రమంలో ఆయన తల్లి రాజేశ్వరి గాయపడిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, మంగళవారం తెల్లవారుజామున రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు సత్యనారాయణ గౌడ్ నివాసానికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో అడ్డుకున్న కుటుంబ సభ్యులను పక్కకు నెట్టివేస్తూ సత్యనారాయణను పోలీసు వాహనంలో ఎక్కించినట్లు ఆరోపించారు.ఈ క్రమంలో ఆయన తల్లి రాజేశ్వరి అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసు వాహనం ఆమె కాలుపై నుంచి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో ఆమె కాలుకు తీవ్ర గాయాలయ్యాయని, మహిళ అని కూడా చూడకుండా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేసు నమోదైతే నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నప్పటికీ, తెల్లవారుజామున ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకోవాల్సిన అవసరం



ఏమిటని కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. ప్రస్తుత కమ్యూనికేషన్ వ్యవస్థలో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు పిలవవచ్చని, అయినప్పటికీ రాత్రి వేళల్లో తెల్లవారు జామున అరెస్టు చర్యలు చేపట్టడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, సత్యనారాయణ గౌడ్‌ను రామగిరి నుంచి ముత్తారం పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు, అక్కడ నమోదైన కేసుకు సంబంధించిన రిమాండ్ రిపోర్టుతో గోదావరిఖని ఏఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లారు. అనంతరం గోదావరిఖని కోర్టులో హాజరుపరచగా, రిమాండ్ రిపోర్టును పరిశీలించిన న్యాయమూర్తి అది నిబంధనలకు విరుద్ధంగా ఉందని పేర్కొంటూ సత్యనారాయణ గౌడ్‌ను విడుదల చేయాలని ఆదేశించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మరణానంతరం ఇద్దరి జీవితాల్లో వెలుగునిచ్చిన కెక్కెర్ల రాజయ్య

కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి ఆదర్శం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన కెక్కెర్ల రాజయ్య మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. రాజయ్య మరణానంతరం ఆయన నేత్రాలను సదాశివ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో విజయవంతంగా సేకరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్, గంట వెంకట రమణ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి మాట్లాడుతూ, ఒక వ్యక్తి మరణానంతరం చేసిన నేత్రదానం ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపగలదని పేర్కొన్నారు. సమాజంలో నేత్రదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.నేత్రదానానికి సహకరించిన మృతుని కుమారుడు కెక్కెర్ల రాజకుమార్, కోడలు రమాదేవి, కుమార్తెలు బొల్లెపల్లి పద్మ, వేముల విజయలక్ష్మి ..మ, మోత్కూరి స్వర్ణలత, వడ్లకొండ సునీతలను పలువురు అభినందించారు. వారి నిర్ణయం సమాజానికి



ఆదర్శప్రాయమని మరెందరో నేత్రదానానికి ముందుకు రావడానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, మాజీ ఎంపీపీ కొరకొప్పుల నీరజ తులసీరాం, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కాళేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు కాటం సత్యం, రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సదాశివ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బుధవారంపేట గ్రామంలో వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం బుధవారం పేట గ్రామ పంచాయతీ పరిధిలోని వాటర్ ప్లాంట్‌ను ఎంపీ ఓ సమ్మిరెడ్డి, గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, డిసిసి సెక్రటరీ బుద్ధార్థి బుచ్చన్న పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై వాటర్ ప్లాంట్‌ను మంగళవారం పున: ప్రారంభించారు.సుమారు పదిహేను సంవత్సరాల క్రితం వరంగల్ దయాసిస్ సాంగీక సేవా సంస్థ మరియు గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ యంత్రాంగం ఇటీవల కాలంలో మరమ్మతులకు గురైంది. ఈ నేపథ్యంలో కొత్త మిషనరీని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వాటర్ ప్లాంటును తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.గ్రామ ప్రజలు అందరూ శుద్ధమైన త్రాగునీటిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయ, ఏఎంసి డైరెక్టర్ ఆరేళ్లి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు బావు స్వరూప కత్తెరసాల, బైరెడ్డి అనూష సతీష్, కన్నూరి రాకేష్, పుదరి శ్రీనివాస్, మరుకు చంద్రశేఖర్, కన్నూరి శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి చొప్పరి రాకేష్, పెండ్రు సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంథని వార్త



బదిలీపై వెళ్తున్న డిజిఎం కంభంకు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం ఆర్ జి 3, ఓసీ1 గనిలో గత 19 సంవత్సరాలుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఎస్ఎంఎంఐ)గా విధులు నిర్వహించిన కంభం వెంకట రమణారెడ్డి బదిలీపై ఆర్జీ1 ఏరియా, జీడీకే కోల్ మైన్ ఓసీకి బదిలీ కాగా ఈ సందర్భంగా మంగళవారం గని సిబ్బంది, సహోద్యోగులు ఆయనకు ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. శాలువా, పూల మాలలతో సత్కరించి స్వీట్ తినిపించారు. 19 ఏళ్ల సుదీర్ఘ సేవలో ఐదు సంవత్సరాల పాటు షిఫ్ట ఇంచార్జి, పది సంవత్సరాలు డ్రిల్లింగ్ ఇంచార్జిగా, నాలుగు సంవత్సరాలు నుండి హాల్ రోడ్ ఇన్చార్జిగా పనిచేస్తూ రమణారెడ్డి చూపిన మంచితనం, సహాయ గుణం, సమస్యలను చాకచక్యంగా పరిష్కరించే చురుకైన ఆలోచనా విధానాన్ని అందరూ గుర్తు చేసుకున్నారు. ఎవరితోనైనా కలిసిమెలిసి, సులభంగా పనిచేయించుకునే ఆయన మానవత్వాన్ని అభినందించారు. బదిలీ అయిన గనిలోనూ మరింత మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. గని మేనేజర్ రావుల పాపయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ ఇన్‌ఛార్జ్ జనార్ధన్, డిజిఎం అమియా కుమార్ కుందు, హెడ్ ఓవర్‌మెన్లు డి. తిరుపతిరావు, భీమాని సంపత్, మోత్కూరి సాంబయ్య, రామకృష్ణ, డి. ప్రవీణ్, సర్వే ఛైన్మెన్ కొలిపాక సారయ్య, నామని మార్కండేయ, పాతకాల రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

నేడు 4,5 వార్డు సభలు

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డుల వార్డు సభ నేడు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. బుధవారం ఉదయం 9:30 గంటలకు కూచిరాజ్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించబడే ఈ వార్డు సభలు మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. 4వ వార్డు పరిధిగంగాపురి (పార్ట్-1), లైన్ గడ్డ 5వ వార్డు పరిధిగొల్లగూడెం (పార్ట్-1), గంగాపురి (పార్ట్-2), కూచిరాజ్‌పల్లి, శ్రీరామ్‌నగర్‌ప్రజలు తమ ప్రాంతాలకు సంబంధించిన సమస్యలు, వినతులు అభివృద్ధి సూచనలను దరఖాస్తుల రూపంలో సమర్పించి ఈ వార్డు సభను సద్వినియోగం చేసుకోవలని ఆయన కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంబేగంపేట గ్రామానికి చెందిన కెక్కర్ల రాజుకుమార్ తండ్రి రాజయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రాజయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు రాజయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

స్టేట్ కరాటేలో జేఎస్‌కేఎస్ విద్యార్థుల సత్తా

బంగారు, వెండి, కాంస్య పతకాలతో

రామగుండం క్రీడాకారుల మెరుపులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రం లో నిర్వహించిన వినకోషియా షోటోకాన్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్-2026లో రామగుండానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ (జేఎస్‌కేఎస్) విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎల్ఎల్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో వివిధ జిల్లాల నుంచి సుమారు 421 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కోచ్ కరాటే శ్రీనివాస్‌ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ అధ్యక్షుడు ఎం. రమేష్, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్ పటేల్, బి. పరమేశ్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, హేమలత మహాజీ, అభిజ్ఞ, స్పందన క్లబ్ కార్యదర్శి డాక్టర్ కె. నరేంద్ర సోనీ, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీరామ్‌తో పాటు తల్లిదండ్రులు అభినందించారు.

డయేరియా, పోలియో, నులిపురుగుల నిర్మూలనే లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన డయేరియా నియంత్రణ,పల్స్ పోలియో మరియు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాలపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి సుజాత పాల్గొని మూడు కీలక ఆరోగ్య కార్య క్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా పూర్తిగా అరికట్టేందుకు జూన్ 16 నుండి జులై 31 వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 1 నుండి 15 వరకు సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేసి, ఆపై ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టా లని, ప్రతి ఇంట్లో ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యకు అనుగుణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలను అందుబాటులో ఉంచాలని సూచించారు. తల్లులకు అవసరమైన కౌన్సిలిం గ్ ఇవ్వడం తో పాటు, మురికివాడలు పారిశుద్ధం సురక్షి త త్రాగు నీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా ,లైన్ డిపార్ట్మెంట్ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదే విదంగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జూన్ 28న బూత్ స్థాయిలో పోలియో చుక్కల మందు పంపిణీ చేసి, జూన్ 29, 30 తేదీలలో వైద్య సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ఇంటింటికి తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడిం చారు. 2014 నుండి దేశంలో పోలియో రహిత స్థితిని కొనసాగిస్తున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని కలెక్టర్ సూచించారు. బస్టాండ్లో బూతులను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలను కూడా గుర్తించి పోలియో చుక్కలు వేయాలని స్పష్టం చేశారు. ఇక ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వారందరికీ జులై 13 న అల్బెండజోల్ మాత్రలను అందజేయడం ద్వారా రక్తహీనతను అరికట్టేందుకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో నోడల్ ఉపాధ్యాయుల పర్యవేక్షణ లో విద్యార్థులకు మాత్రలు వేయాలని, గ్రామీణ స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఈ ఆరోగ్య కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.రాజ గౌడ్,జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ ,డిప్యూటీ డీఎం డీఎంహో శ్రీనివాస్ ,ప్రోగ్రాం ఆఫీసర్లు ,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి నరేంద్ర , డ్పిస్, డిడబ్ల్యుఓ ,డిపిఓ ,డిపిఆర్ఓ ,డిఇఓ ,మున్సిపల్ కమిషనర్లు ,ఎస్సీ ట్రాన్స్కో ,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



రుద్రంగిలో రోడ్డు ప్రమాదం

కట్ట లింగంపేటలో విషాదం

గల్ఫ్ నుంచి వచ్చిన మూడు రోజులకే మృత్యువాత

చందుర్తి / ప్రభాతవార్త



రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కట్ట లింగంపేట గ్రామానికి చెందిన ఎన్నారై మృతి చెందారు, రుద్రంగి మండల కేంద్రంలోని సెంటర్ లైటింగ్ డివైడర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదంలో చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన యెల్ల శ్రీనివాస్ (45) మృతి చెందారు, శ్రీనివాస్ మృతితో కట్ట లింగంపేట గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడికి భార్య మంజుల కుమారుడు నవీన్ కూతురు నవ్య ఉన్నారు, మృతుడు శ్రీనివాస్ మూడు రోజుల క్రితమే దుబాయ్ నుండి స్వగ్రామానికి వచ్చారు, ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

సీఎం సభకు తరలిన మహిళ సంఘాలు

కాల్వశ్రీరాంపూర్ - ప్రభాతవార్త:



మండలంలోని మహిళా సంఘాలు హైదరాబాదులో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు మంగళవారం బస్సులో తరలి వెళ్లారు. మహిళా సంఘాలకు సమావేశం అనంతరం ప్రభుత్వం అద్దె బస్సులు ఇవ్వనున్న సందర్భంగా మహిళా సంఘాలు సమావేశానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం మండల అధ్యక్షురాలు రజిత, ఏపిఎం లవ కుమార్, సీసీ శారద, ఏఎన్ఎం సరోజన, మహిళా కానిస్టేబుల్ రజని, ఐకెపి సిబ్బంది చంద్రకళ, తాజుద్దీన్ సీఏలు మహిళా సంఘాల గ్రూపు లీడర్లు తరలి వెళ్లారు.

టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

- కల్తీ కారంపొడి, సుగంధ ద్రవ్యాల స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని శనివారం మార్కెట్ పరిధిలో కల్తీ కారంపొడి విక్రయి స్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మార్కె ట్లోని గౌరిశెట్టి రమేష్, సిద్ధంశెట్టి చక్రపాణిలు కిరాణం సుగంధ ద్రవ్యాల దుకాణాల్లో జరిపిన సోదాల్లో భారీ మొత్తంలో కల్తీ నిల్వలను కనుగొన్నారు.ఈ దాడుల సమాచారాన్ని వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు చేరవేయగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అంకిత్ రెడ్డి, రోహిత్ రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. టాస్క్ ఫోర్స్ బృందం వారి సమక్షంలో సుమారు 47 బస్తాల కారంపొడి , 2 బస్తాల పసుపు, 1 బస్తా ధనియాల పొడిని స్వాధీనం చేసుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు సదరు దుకాణాల నుండి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబొరేటరీకి పంపించారు. ఈ ల్యాబ్ పరీక్షల ఫలితాలు వచ్చే వరకు సదరు స్టాక్‌ను పూర్తిగా సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ సుగంధ ద్రవ్యాల అమ్మకాలపై పూర్తి నిషేధం విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఎస్సైలు మామిడాల సురేందర్, శ్రీకాంత్ కానిస్టేబుల్ సాయిదీప్ లు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

బ్యాలెట్ బాక్సులను భద్రపరచాలని ఎంపీడీవోకు వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని శ్రీరాములపల్లి సర్పంచ్ ఎన్నికల వివాదానికి సంబంధించిన బ్యాలెట్ బాక్సులను కోర్టు ఆదేశాల ప్రకారం భద్రపరచాలని కోరుతూ గొల్లపల్లి మండల ఎంపీడీవోకు శనిగరపు మల్లేశం మంగళవారం వినతిపత్రం సమర్పించారు.మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం, 17.12.2025 న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తాను, సల్లూరి శోభన్, లంబ లక్ష్మన్ పోటీ చేశారని పేర్కొన్నారు. అయితే ఎన్నికల అధికారుల అక్రమాల వల్ల ఏకపక్షంగా కౌంటింగ్ నిర్వహించి సల్లూరి శోభన్‌ను సర్పంచ్‌గా ప్రకటించారని ఆరోపించారు.ఈ వ్యవహారంపై జగిత్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఐ ఏ నం .6/2026 (ఇ పి వో నంబర్ 1/2022) లో భాగంగా 05.05.2026న కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.కోర్టు ఆదేశాల మేరకు వివాదాస్పద బ్యాలెట్ బాక్సులను స్వాధీనం చేసుకుని పరిశీలించి, సురక్షితంగా భద్రపరచాలని ఎంపీడీవో ను కోర్టు ఆదేశించిన ఆర్డర్ కాపీలను ఎంపీడీవో కు వినతి పత్రం తో పాటు అందజేసినట్లు మల్లేశం తెలిపారు.

బీర్‌పూర్‌లో విషాదం

పాలిటెక్నిక్ చదవడం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్య

ప్రభాతవార్త-బీర్‌పూర్:



మండల కేంద్రమైన బీర్‌పూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హైదరాబాదులో పాలిటెక్నిక్ చదవడం ఇష్టం లేక, జీవితంపై విరక్తి చెంది ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.బీర్‌పూర్ గ్రామానికి చెందిన మేదరి కులస్థుడైన మామిడిపల్లి ధనుంజయ్ కుమారుడు మామిడిపల్లి రిషిక్ (16) అనే విద్యార్థికి హైదరాబాదులోని ఒక కాలేజీలో పాలిటెక్నిక్ సీటు వచ్చింది. అయితే అతనికి అక్కడికి వెళ్లి చదవడం ఇష్టం లేదు. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురై, జీవితంపై విరక్తి చెందాడు.మంగళవారం, వేకువజామున తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తండ్రి మామిడిపల్లి ధనుంజయ్ ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు (దరఖాస్తు) మేరకు బీర్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీస్ ఆఫీసర్ ఈ. అశోక్ తెలిపారు. చదువు ఒత్తిడితో నిండు ప్రాణం బలికావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత

ఎం.వి నరసింహారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎస్ కె ఎల్ ఎన్ ఆర్ బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత ఎం.వి నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల ఎస్ కె ఎల్ ఎన్ ఆర్ బిఈడి కళాశాల కరెస్పాండెంట్, రచయిత ఎం.వి నరసింహారెడ్డి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణతో పాటు కేసులను త్వరితగతిన ఛేదించాలి

-మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

-బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనంపై ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



సిరిసిల్ల టౌన్-ప్రభాతవార్త:

జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు నమోదైన కేసులలో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం అందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల దర్యాప్తు, నేరస్తుల గుర్తింపు, కేసుల నిర్వహణలో వేగం, పారదర్శకత పెంచాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0 ఈ సాక్ష్య వ్యవస్థలను పూర్తిస్థాయిలో వినియోగించి డిజిటల్ ఆధారాల సేకరణ, భద్రపరిచే ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్,భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు గురించి పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు.దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,ఇసుక, పిడియాస్ రైస్ అక్రమ రవాణా , గ్యాంబ్లింగ్ పై ఆకస్మిక తనిఖీలు చేపడుతూ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు . ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచలని, గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు సాయంత్రం వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనాన్ని అరికట్టేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై,మహిళ భద్రత మొదలు అంశాలపై అగహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, ఎస్.ఐ లు ,ఐటి కోర్ సిబ్బంది, డిసిర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతోనే సమర్థవంతమైన పోలిసింగ్ విధులు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సమాజంలో రోజురోజుకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్లు శాంతి భద్రతల పరిరక్షణకు తలనొప్పిగా మారారని, వారి ఎత్తుగడలను ఎప్పటికప్పుడు చిత్తు చేసేందుకు సరికొత్త శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎసిపి కార్యాలయంలో హుజురాబాద్ సబ్ డివిజన్ స్థాయి ఎస్‌హెచ్‌వోలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పెండింగ్‌లో ఉన్న కేసులపై పోలీస్ స్టేషన్ వారిగా నిశితంగా పరిశీలించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపి గౌస్ అలం, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి పాల్గొనగా మొదటగా సిపి గౌస్ అలం చేతుల మీదుగా ఎసిపి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌస్ అలం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాష్ట్ర, జిల్లా శాఖ పోలీస్ శాఖలో ప్రభుత్వ ఆధేశాల మేరకు సరికొత్త సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విసృతంగా ఇప్పటికి వినియోగిస్తున్నామని, దీనితో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర డిజిపి ఆధేశాల ప్రకారంగా కరీంనగర్ జిల్లాలో పారదర్శకమైన, పటిష్టమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సిపి గౌస్ అలం వెల్లడించారు. సాంకేతికత అందిపుచ్చుకోవడంలో భాగంగా సిసిటిఎన్ఎస్ 2.0సరికొత్త ఈ సాక్ష్య అప్లికేషన్‌లను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని సిపి వెల్లడించారు. ఈ నెల 15వ తేదిలోపు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల కేసుల వివరాలను సిసిటిఎన్ఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేస్తామని ఎఫ్ఐఆర్‌లతో పాటు కేసు దర్యాప్తు పత్రాలను సైతం నిబంధనల ప్రకారంగా డిజిటలైజ్డ్ చేయాలని పోలీస్ అధికారులను సిపి గౌస్ అలం ఆధేశించారు. కొత్త చట్టాల ప్రకారం డిజిటల్ సాక్ష్యాల సేకరణ ఎంతో కీలకమైందని ఈ అంశంపై పోలీస్ సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు సిపి తెలిపారు.

నేపాలీ ముఠాలపై పోలీస్ నజర్..

కరీంనగర్ జిల్లాలో గత నెలలో జరిగిన దోపిడి కేసును దృష్టిలో పెట్టుకుని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులు, జ్యూవెల్లరీ (బంగారం) దుకాణాలు, షోరూంలలో సెక్యూరిటీ భద్రత ఆడిట్ పూర్తిచేసినట్లు సిపి తెలిపారు. వీటితో పాటు జిల్లాలోని హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలోని హోటల్, లాడ్జీలలో భద్రత ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించాలని నిబంధనలు యజమాన్యాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి నోటీసులు జారీ చేస్తున్నామని సిపి వెల్లడించారు. ప్రతి హోటల్, లాడ్జీల యాజామాన్యం తమ వద్దకు వచ్చే అతిథుల వివరాలతో కూడిన విక్లీ రిపోర్టును తప్పనిసరిగా పోలీసులకు సమర్పించవల్సి ఉంటుందని, అలాగే రాష్ట్రంలో నేపాల్ ముఠాల నేరాల నేపథ్యంలో జిల్లాలో పనిచేస్తున్న నేపాలీ పౌరుల బయోడేటా, గుర్తింపు పత్రాలతో ప్రత్యేక డేటాబేస్‌ను ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సిద్ధం చేస్తున్నట్లు సిపి వెల్లడించారు.

ప్రతి కేసు దర్యాప్తు గడువులోపు పూర్తి చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రతి కేసు దర్యాప్తును నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అధికారుల మే నెల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో నమోదవుతున్న కేసుల దర్యాప్తులో ఎలాంటి రాజీ పడకుండా పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదయ్యే ప్రతి కేసును నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి, నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహా తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు, ఆర్థిక నేరాల కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆస్తుల గుర్తింపు, స్వాధీనం, అటాచ్‌మెంట్ ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళలకు సంబంధించిన తీవ్రమైన కేసుల్లో నిందితుల అరెస్టులను ఆలస్యం చేయరాదని, గ్రేవ్ కేసులు, ఎన్‌డీపీఎస్ కేసులు తదితర కీలక కేసులను డీసీపీలు, ఏసీపీలు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, చిన్నచిన్న నేరాలపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ ఐలు పాల్గొన్నారు.

సమీకృత కూరగాయల మార్కెట్ పనులు వెంటనే పూర్తి చేయాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా సమీకృత మార్కెట్

బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్

సమీకృత మార్కెట్ అందుబాటులోకి రాకుంటే తీవ్ర స్థాయిలో ఆందోళనలు

బిజెపి ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూపవేణుగోపాల్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :







మెట్‌పల్లి పట్టణంలో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో... వాటిని తక్షణమే పునఃప్రారంభించి మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధోనికెల నవీన్ మాట్లాడుతూ రైతులు, కూరగాయల వ్యాపారులు, వినియోగదారుల సౌకర్యార్థం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం దురదృష్టక రమన్నారు. నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన మధ్యలోనే నిలిచిపోవడంతో మార్కెట్ ఉపయోగానికి రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంటనే కూరగాయల విక్రయాలు కొనసాగుతున్నాయని, దీనివల్ల రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయని తెలిపారు. రహదారులపై వ్యాపార కార్యకలాపాలు నిర్వహించబడటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు గాయపడటమే కాకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజా ధనంతో నిర్మించిన మార్కెట్‌ను నిరుపయోగంగా వదిలేయడం సరైంది కాదన్నారు. మార్కెట్ ప్రాంగణం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, దీనిపై అధికారులు వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.అనంతరం బిజెపి ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ మాట్లాడుతూపట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మార్కెట్‌లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, రైతులు, వ్యాపారులు ఒకే చోట తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీకృత మార్కెట్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు.సమీకృత కూరగాయల మార్కెట్ పనులను తక్షణమే ప్రారంభించి పునరుద్ధరించాలని కోరారు. త్వరలోనే చర్యలు తీసుకోకపోతే మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారుధర్నా అనంతరం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు, .ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి సరూప్ వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్ కొయ్యల్కర్ ప్రవంతి లింగేశ్వర్, బొడ్ల వసుధ నాగేష్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, పాస్కంటి శ్రీనివాస్, మిట్టపల్లి కృష్ణమూర్తి, కొయ్యల లక్ష్మణ్, సుంకె అశోక్, నూనె క్రాంతి, మరి నరసయ్య, బొడ్ల అనిల్, గుండవేని శేఖర్, సత్యనారాయణ, హనుమాంలు, భాస్కర్, భోగ దత్తు, జగన్, గుండు మోహన్, కాదాసు శ్రీనివాస్, ప్రభాకర్, దండిక నరసయ్య, రఘుపతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.